


RNI : APBIL/2023/86665

# రాయల్ జర్నలిజం

ద్వి భాషా దినపత్రిక

ROYAL JOURNLISAM

గుంటూరు, సంపుటి : 02 సంచిక : 49 | శనివారం 15 - 3 - 2025 | చీఫ్-ఎడిటర్ : చల్లా శ్రీనివాసరావు | పేజీలు : 8 వెల : రూ.2-00

GUNTUR VOL-02 ISSUE - 49 CHIEF EDITOR : CHALLA SRINIVASA RAO 15 SATURDAY MARCH 2025 PAGES : 8 Rs :2-00

# ఇక సహించను

## ఆ నేతలకు చంద్రబాబు హెచ్చరిక



అమరావతి: ముఖ్యమంత్రి చంద్రబాబు పార్టీ నేతలకు కీలక దిశా నిర్దేశం చేసారు. అదే సమయంలో కొందరు నేతలకు వార్నింగ్ ఇచ్చారు. ఇంఛార్జ్ మంత్రులకు కొత్త బాధ్యతలు అప్పగించారు. తొమ్మిది నెల ల పాలనలో కూటమి ప్రభుత్వం సాధించిన విజయాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. ప్రతీ మంత్రి ప్రభుత్వం - పార్టీ మధ్య సమన్వయం తో వ్యవహరించాలని నిర్దేశించారు. జిల్లాల పర్యటనలో పార్టీ కార్యాలయాలకు వెళ్లాలని స్పష్టం చేసారు. వైసీపీతో సంబంధాలు కొనసాగించే నేతలను ఉపేక్షించేది లేదని చంద్రబాబు తేల్చి చెప్పారు.

**అవకాశం ఇవ్వద్దు** : టీడీపీ ఎమ్మెల్యేలు, మంత్రులు, ఎంపీలు, నేతలతో ముఖ్యమంత్రి చంద్రబాబు టెలీకాన్ఫరెన్స్ నిర్వహించారు. పలు కీలక అంశాలను ప్రస్తావించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 9 నెలల్లోనే అనేక కార్యక్రమాలకు శ్రీకారం చుట్టామని చెప్పారు. పాలనలో స్పష్టమైన మార్పులు కనిపిస్తున్నాయని వివరించారు. జిల్లాల్లో ఇంఛార్జ్ మంత్రులు తప్పనిసరిగా పర్యటించాలని సీఎం నిర్దేశించారు. అభివృద్ధి, ప్రభుత్వ కార్యక్రమాలపై అధికారులతో సమీక్షలు నిర్వహించాలని సూచించారు. జిల్లాలకు వెళ్లే సమయంలో ఆయా జిల్లా కో-ఆర్డినేటర్‌లు, ఎమ్మెల్యేలు, ఎంపీలకు మంత్రులు సమాచారం అందించాలని స్పష్టం చేసారు. గ్రూపు రాజకీయాలకు ఎక్కడా తావు ఇవ్వకూడదని చంద్రబాబు నిర్దేశించారు.

**చంద్రబాబు క్లారిటీ** :జిల్లా ఇంఛార్జ్ మంత్రులు వారి జిల్లాల్లో ఫోకస్ పెట్టాలని చంద్రబాబు సూచించారు. పర్యటనల సంఖ్య పెరగాలన్నారు. కార్యకర్తలు, నాయకులతో మమేకమవ్వ డంతో పాటు జిల్లా పార్టీ కార్యాల యానికి తప్పకుండా వెళ్లాలని కోరారు. ఏ స్థాయిలో కూడా వైసీపీ నేతలతో సంబంధాలు పెట్టుకోకూ డదని చంద్రబాబు తేల్చి చెప్పారు. తాను ఈ విషయాన్ని చెప్తే వైసీపీకి ఓటు వేసిన వారికి పథకాలు ఇవ్వొద్దని చెప్పినట్లు ఆ పార్టీ నేతలు తప్పుడు ప్రచారం చేస్తున్నారని చంద్రబాబు పేర్కొన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ కార్యక్రమాల అమల్లో వివక్ష ఉండదని స్పష్టం చేసారు. పార్టీ లకు అతీతంగా పథకాలు అందజేస్తున్నామని చెప్పుకొచ్చారు.

**ప్రభావం చూపించాలి** :సంక్షేమ పథకాలు వేరు, రాజకీయ పరమైన సంబంధాలు వేరని పేర్కొన్నారు. వైసీపీ వారిని దరిచే రనివ్వొద్దని చంద్రబాబు సూచించారు. నామినేటెడ్ పదవుల భర్తీకి కసరత్తు చేస్తున్నామని చెప్పా రు. పేర్లను సిఫారసు చేయకుండా కొంతమంది నేతలు ఆలస్యం చేస్తున్నారన్నారు. వీలైనంత త్వరగా పార్టీ కోసం కష్టపడిన వారి వివరాలను నామినేటెడ్ పదవుల కోసం అందించాలని సీఎం సూచించారు. సరైన వ్యక్తులను సరైన పదవుల్లో నియమిస్తామన్నారు. రాష్ట్రం వ్యాప్తంగా 21 ప్రధాన దేవాలయాలకు ఛైర్మన్‌లను నియమిస్తామని వెల్లడించారు. నామినేటెడ్ పదువుల కోసం 60 వేల దరఖాస్తులు వచ్చాయన్నారు. పదవులు తీసుకున్నట్లు కాదు...ఎన్నికల్లో ప్రభావం చూపించాలని చంద్రబాబు పేర్కొన్నారు.

**పదవుల పై క్లారిటీ** :మొదటి సారే పదవులు రాలేదని అనుకోవద్దని చంద్రబాబు వ్యాఖ్యానించారు. రెండేళ్ల పదవీకాలం ముగిసిన తర్వాత మిగిలినవారికి అవకా..శాలు కల్పిస్తామని హామీ ఇచ్చారు. ఇప్పటికే పదవులు తీసుకున్న వారి ప్రతిభను పర్యవేక్షిస్తున్నామని వివరించారు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ఎంత జాగ్రత్తగా ఉన్నామో ఇప్పుడూ అంతే హుందాగా వ్యవహరించాలని హిత బోధ చేసారు. ప్రజలకు ఆమోదయోగ్యమైన పరిపాలన మనం అందించాలన్నారు. సోలార్ విద్యుత్‌ను ప్రోత్సహించడం మన విధానామని చంద్రబాబు స్పష్టం చేసారు. పీఎం సూర్యఘర్ పథకాన్ని ప్రతి గ్రామంలో అమలు చేసేందుకు ఎమ్మెల్యేలు, నేతలు చొరవ తీసుకోవాలని సూచించారు.

**సమన్వయం ఉండాలి** రెండు కిలో వాట్‌ల రూఫ్‌టాప్ ఏర్పాటు చేసుకునే బీసీలకు రూ.20 వేల సబ్సిడీని రాష్ట్ర ప్రభుత్వం తరపున అదనంగా అందిస్తామని చంద్రబాబు వెల్లడించారు. కేంద్రం ఇచ్చే రాయితీతో కలిపి బీసీలకు రూ.80 వేల మేర రాయితీ వస్తుందని చెప్పారు. ఎస్సీ, ఎస్టీలకు ఉచితంగా ఏర్పా టు చేస్తామని వివరించారు. ఒక్కో నియోజకవర్గంలో కనీసం 10 వేల రూఫ్ టాప్‌ల ఏర్పాటే లక్ష్యం పెట్టుకోవాలని సూచించారు. ప్రతి ఎమ్మెల్యే అసెంబ్లీలో, ఎంపీలు పార్లమెంట్‌లో మీ నియోజకవర్గ సమస్యలను లేవనెత్తి సమస్యల పరిష్కారంపై దృష్టి పెట్టాలని ముఖ్యమంత్రి స్పష్టం చేసారు. మూడు పార్టీల నేతలను, కార్యకర్తలను కలుపుకుని ప్రజాప్రతినిధులు ముందుకెళ్లాలని పార్టీ నేతలకు చంద్రబాబు స్పష్టం చేసారు.

# భయమన్నది లేదు! టీడీపీని నిలబెట్టామంటూ పవన్ కళ్యాణ్ సంచలనం




పిఠాపురం:భయం లేదు భయం లేదు భయమన్నది లేనే లేదు అంటూ జనసేన అధినేత పవన్ కళ్యాణ్ తన ప్రసంగించారు. పిఠాపురం చిత్రాడలో జరిగిన జనసేన ఆవిర్భావ సభ పవన్ కళ్యాణ్ కీలక ప్రసంగం చేశారు. ఇల్లు దూరమైనా.. చేతిలో దీపం లేకపోయినా.. అన్ని ఒక్కడ్నే అయి ముందుకు నడిచినట్లు తెలిపారు.2014లో జనసేన పార్టీని స్థాపించామన్నారు. బావ తీవ్రత ఉన్నందుకే పోరాట యాత్ర చేశామన్నారు. ఓటమి భయం లేదు గనుకే 2019లో పోటీ చేశామన్నారు. ఓడినా అడుగు ముందుకే వేశామన్నారు. మనం నిలబడ్డాం. పార్టీని నిలబెట్టాం. నాలుగు దశాబ్దాలుగా ఉన్న టీడీపీ పార్టీని కూడా నిలబెట్టాం అని పవన్ కళ్యాణ్ అన్నారు. 2019లో మనం ఓడిపోయినప్పుడు వైసీపీ నేతలు సంబరపడి ఎన్నో అవమానాలకు గురిచేశారని పవన్ చెప్పారు.చంద్రబాబు నాయుడు లాంటి నాయకుడిని జైల్లో పెట్టారని తెలిపారు. తనపై వైసీపీ ప్రభుత్వం చేయని కుట్రలేదని అన్నారు. మనల్ని అసెంబ్లీ గేటును కూడా తాకలేవు అని చరిచిన ఆ తొడల్ని బద్దలు కొట్టామని పవన్ వ్యాఖ్యానించారు. 2024 అసెంబ్లీ ఎన్నికల్లో గెలిపించి ఎన్డీఏ ప్రభుత్వాన్ని ఏపీలో నిలబెట్టామన్నారు.నా తెలంగాణ కోటి రతనాల వీణ అని పవన్ కళ్యాణ్ వ్యాఖ్యానించారు. కరెంట్ షాక్ తగిలి చనిపోబోయిన తాను.. కొండగట్టు అంజన్న దీవేలతో.. తెలంగాణ ప్రజల దీవెనలతో ప్రాణాలతో బయటపడినట్లు తెలిపారు. గద్దర్ పాటను గుర్తు చేసుకున్నారు. నా అన్న గదరన్నకు వందనం అని తెలిపారు. తెలంగాణ నుంచి వచ్చిన జనసైనికులకు అభినందనలు తెలిపారు. జనసేనకు తెలంగాణ జన్మభూమి.. ఆంధ్రప్రదేశ్ కర్మభూమి అని పవన్ కళ్యాణ్ వ్యాఖ్యానించారు.హిందీలో మాట్లాడుతూ.. హొలీ శుభాకాంక్షలు తెలిపారు. తనను ఆదరించిన తమిళనాడు ప్రజలకు ధన్యవాదాలు తెలిపారు. భారతదేశానికి బహుభాషే మంచిదని పవన్ అన్నారు. తమిళనాడు సహా అన్ని రాష్ట్రాలకు ఒకే విధానం ఉండాలని ఆయన స్పష్టం చేశారు. త్రిభాష విధానంపై చర్చ జరుగుతున్నవేళ పవన్ కళ్యాన్ వ్యాఖ్యలకు ప్రాధాన్యత సంతరించుకుంది.

# పవన్ తప్పుకు లోకేష్ క్షమాపణా ?

## ఇదేం రాజకీయమన్న మల్లాది విష్ణు..!



అమరావతి: ఏపీలోని వైఎస్సార్ జిల్లా బద్వేలులో కాశీనాయన క్షేత్రంలో ఆలయ కూల్చివేత వ్యవహారం రాజకీయ రంగు పులుముకుంటోంది. తాజాగా ఈ గుడిని అటవీ శాఖ అధికారులు ఆక్రమణ పేరుతో కూల్చేశారు. దీంతో వెంటనే రంగంలోకి దిగిన మంత్రి నారా లోకేష్.. అధికారులపై అసంతృప్తి వ్యక్తం చేయడమే కాకుండా తానే స్వయంగా సొంత నిధులతో నిర్మించి ఇస్తానని హామీ కూడా ఇచ్చారు. అయితే అటవీశాఖ మంత్రి కూడా అయిన పవన్ కళ్యాణ్ మాత్రం దీనిపై మౌనంగా ఉన్నారు.ఈ నేపథ్యంలో వైసీపీ నేత మల్లాది విష్ణు ఇవాళ పవన్ కళ్యాణ్ ను టార్గెట్ చేశారు. కాశీనాయన జ్యోతిక్షేత్రం ధ్వంసానికి ప్రభుత్వం బాధ్యత వహించాలన్నారు. ఇది హిందూధర్మంపై జరిగిన దాడి అన్నారు. అటవీశాఖ ఈ కూల్చివేతలకు పాల్పడితే మంత్రి పవన్ మౌనంగా ఎందుకు ఉండిపోయారని ఆయన ప్రశ్నించారు. ఇదేనా పవన్ కళ్యాణ్ సనాతన ధర్మ పరిరక్షణ? అని నిలదీశారు. పవన్ కు తెలియకుండానే అటవీశాఖ ఈ గుడి కూల్చివేతలకు పాల్పడిందా అని మల్లాది విష్ణు ప్రశ్నించారు.పదిరోజులుగా పవన్ ఎందుకు ఈ వ్యవహారంపై స్పందించలేదని మల్లాది విష్ణు నిలదీశారు. హిందూధర్మంపై జరిగిన ఈ దాడి పట్ల ప్రజల్లో తీవ్ర ఆగ్రహం వ్యక్తమవుతోందన్నారు. టీడీపీ ప్రభుత్వంలో హిందూధర్మానికి రక్షణ లేదని మల్లాది విష్ణు ఫైర్ అయ్యారు. రాష్ట్రంలో ఏం జరిగినా తక్షణం తెలుసుకునే సాంకేతికత ఉందని గొప్పగా చెప్పుకునే సీఎం చంద్రబాబుకు కాశీనాయన క్షేత్రాన్ని అటవీశాఖ అధికారులే ధ్వంసం చేస్తుంటే సమాచారం లేదని తప్పుకునే ప్రయత్నం చేస్తున్నారన్నారు. ఇది పూర్తిగా రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యం అన్నారు. హిందువుల్లో వ్యక్తమవుతున్న ఆగ్రహాన్ని చూసి మంత్రి నారా లోకేష్ అసెంబ్లీ సాక్షిగా క్షమాపణలు చెప్పడమే కాదు, తన సొంత ఖర్చుతో తిరిగి ఆ నిర్మాణాలను చేపడతామని చెప్పడం రాజకీయం కాదా అని మల్లాది విష్ణు ప్రశ్నించారు. అటవీశాఖకు చెందిన మంత్రి పవన్ కళ్యాణ్ మౌనంగా ఉంటే, సంబంధం లేని విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ స్పందించడాన్ని ఎలా అర్థం చేసుకోవాలన్నారు. తిరుపతిలో వైకుంఠ ఏకాదశి కోసం జరిగిన ఏర్పాట్లలో తొక్కిసలాట జరిగి ఆరు గురు మృతి చెందాగానే అటవీశాఖ మంత్రి పవన్ కళ్యాణ్ హడావుడి సంఘటనా స్థలంకు వెళ్లి క్షమా పణలు చెప్పారని, మరి తన శాఖ పరిధిలోనే అధికా రులు ఒక హిందూ ఆధ్మాత్మక, సేవా క్షేత్రంలో నిర్మా ణాల కూల్చివేతలకు పాల్పడితే ఎందుకు పవన్ కళ్యాణ్ క్షమాపణలు చెప్పకుండా ముఖం చాటేశారన్నారు.

# పవన్ ను ఇబ్బందులకు గురిచేసిన ఆ రోజులు మర్చిపోలేం: నాదెండ్ల మనోహార్



పిఠాపురం: జనసేన పార్టీ 12వ ఆవిర్భావ సభ పిఠాపురం మండలంలోని చిత్రాడ వద్ద ఏర్పాటు చేశారు. జయకేతనం పేరిట ఏర్పాటు చేసిన ఈ భారీ సభకు లక్షలాదిగా జనసైనికులు, వీరమహిళలు తరలివచ్చారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ రాజకీయ వ్యవహారాల కమిటీ ఛైర్మన్, మంత్రి నాదెండ్ల మనోహర్ ప్రసంగించారు. నాడు మన నాయకుడు పవన్ ను అనేక ఇబ్బందులకు గురిచేశారని, ఆ రోజులను మర్చిపోలేమని అన్నారు. కష్ట సమయంలో... ఆర్థికంగా నిలబడలేని వ్యక్తులు కూడా పార్టీ కోసం నిలబడ్డారని నాదెండ్ల పేర్కొన్నారు. తనతో పాటు నిలబడిన ప్రతి ఒక్కరినీ పవన్ గౌరవించారని వెల్లడించారు. జనసేన ఎప్పుడూ ప్రజల పక్షాన నిలబడిందని గుర్తుచేశారు. ఇవాళ జనసేన పార్టీలో 12.32 లక్షల మంది క్రియాశీలక సభ్యులు ఉన్నారని నాదెండ్ల తెలిపారు. ఎంతో కష్టమైన ప్రస్థానంలో, అనేక అవమానాలు ఎదుర్కొని ఈ స్థాయికి చేరుకున్నామని వివరించారు. నాడు రాజమండ్రిలో లాంగ్ మార్చ్ కార్యక్రమం నిర్వహించినప్పుడు... ఎక్కడ్నించి వచ్చారో కానీ లక్షల మంది జనం వచ్చి పవన్ కు అండగా నిలబడ్డారని పేర్కొన్నారు."జనసేన ..పార్టీ ఎప్పుడూ ఒకేలా ఉంది. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ఒక విధంగా, అధికారంలో ఉన్నప్పుడు మరో విధంగా లేము. 2019లో జనసేనకు భవిష్యత్తు ఉందా అనే సందర్భంలోనూ కార్మికులకు భరోసా ఇచ్చాం. విలువలతో కూడిన రాజకీయం చేశారు కాబట్టే పవన్ ను ప్రజలు నమ్మారు. హండ్రెడ్ పర్సెంట్ స్ట్రయిక్ రేట్ అదేమీ టెక్నికల్ ఫిగర్ కాదు, స్టాటిస్టికల్ పాయింట్ అంతకన్నా కాదు... అది పవన్ పై ప్రజల్లో ఉన్న నమ్మకానికి నిదర్శనం.

# చంద్రబాబు, పవన్ కల్యాణ్ నా బాధ్యతను మరింత పెంచారు: నాగబాబు




అమరావతి: జనసేన నాయకుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ సోదరుడు కొణిదెల నాగబాబు ఏపీ శాసనమండలిలోకి అడుగుపెట్టబోతున్నారు. ఎమ్మె ల్యే కోటా ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఆయన ఏకగ్రీవంగా గెలుపొందారు. ఈ సందర్భంగా ఎక్స్ వేదికగా నాగబాబు స్పందిస్తూ... తాను ఎమ్మెల్సీ అయ్యేందుకు సహకరించిన ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ తన బాధ్యతను మరింత పెంచారని చెప్పారు. ప్రభుత్వ పాలనలో ప్రజాసేవ చేసేందుకు తనను ఎమ్మెల్సీ చేసిన చంద్రబాబు, పవన్ లకు కృతజ్ఞతలు తెలియజేస్తు న్నానని అన్నారు. తనతో పాటు ఎమ్మెల్సీలుగా ఎన్నికైన బీద రవిచంద్ర, సోము వీర్రాజు, గ్రీష్మ ప్రసాద్, తిరుమల నాయు డులకు శుభాకాంక్షలు తెలుపుతున్నానని నాగబాబు అన్నారు. నామినేషన్ దాఖలు చేసే సందర్భంగా తనతో పాటు ఉన్న మంత్రులు నాదెండ్ల మనోహర్, నారా లోకేశ్, విష్ణుకుమార్ రాజు, కొణతాల రామకృష్ణలకు ప్రత్యేక అభినం దనలు తెలిపారు. ఇన్నేళ్ల తన రాజకీయ ప్రయాణంలో తనతో కలిసి పని చేసిన సహచ రులకు, మిత్రులకు, మీడియా ప్రతినిధులకు... ముఖ్యంగా జనసేన పార్టీ నేతలు, జనసైనికులు, వీర మహిళలు, మొత్తం జనసేన కుటుంబానికి ఆత్మీయ అభినందనలు తెలియజేస్తున్నానని అన్నారు. మరోవైపు నాగబాబును మంత్రిని చేస్తామని గతంలోనే చంద్రబాబు ప్రకటించిన సంగతి తెలిసిందే.

# వెంకటపాలెంలో శ్రీనివాస కల్యాణం... సీఎం చంద్రబాబును ఆహ్వానించిన బీఆర్ నాయుడు



అమరావతి : తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) చైర్మన్ బీఆర్ నాయుడు నేడు ఉండ వల్లిలో ముఖ్యమంత్రి చం ద్రబాబును ఆహ్వానించారు. రేపు (మార్చి 15) అమరావతిలోని వెంకటపాలెంలో జరగనున్న శ్రీనివాస కల్యా ణం కార్యక్రమానికి రావాల ంటూ సీఎంను ఆహ్వానిం చారు. ఈ మేరకు ఆయ నకు ఆహ్వాన పత్రిక అందజేశారు. అంతేగా కుండా, సీఎం చంద్రబాబుకు స్వామివారి ప్రసాదం అందజేశారు. వెంక టపాలెంలో నిర్వహిస్తున్న శ్రీనివాస కల్యాణం ఏర్పాట్ల గురించి బీఆర్ నాయ ుడు సీఎం చంద్రబాబుకు వివరించారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని చైర్మన్ బీఆర్ నాయుడుకు, టీటీడీ బోర్డు సభ్యులకు సూచించారు. కాగా, చంద్రబాబును కలిసిన వారిలో టీటీడీ పాలకమ ండలి సభ్యులు, టీటీడీ ఈవో, జేఈవో కూడా ఉన్నారు.

రాయల్ జర్నలిజం
ROYAL JOURNLISAM

# ప్రతీఒక్క మహిళ తమ ఫోన్లో "శక్తి యాప్" నిక్షిప్తం చేసుకోవాలి



రాయల్ జర్నలిజం(బాపట్ల) మార్చి 14 : మహిళల భద్రతకు రక్షణ కవచం లాంటిది "శక్తి యాప్" అని బాపట్ల జిల్లా ఎస్పీ డూడి ఐపీఎస్ తెలిపారు. "శక్తి యాప్" మహిళలకు ఏవిధంగా ఉపయోగపడుతుందో, వినియోగించుకునే విధానం గురించి వివరిస్తూ శుక్రవారం జిల్లా ఎస్పీ పత్రికా ప్రకటన విడుదల చేశారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా మహిళలు, బాలికల భద్రత కొరకు "శక్తి యాప్" (SHAKTI App) ను ప్రవేశపెట్టిందన్నారు. ఈ యాప్ ప్రధానంగా మహిళలపై జరిగే వేధింపులు, ఇతర హింసాత్మక ఘటనలను నివారించటానికి ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. ప్రతీ ఒక్క మహిళ, విద్యార్థినిలు వారి యొక్క ఫోన్ లలో "శక్తి యాప్" ను నిక్షిప్తం చేసుకోవాలని సూచించారు. యాప్ ను వినియోగించుకొని ఆపద సమయంలో పోలీసుల తక్షణ సహాయం, సహకారం పొందవచ్చునన్నారు. ఆపదలో ఉన్న మహిళలు యాప్ లో వున్న ఎస్.ఓ.ఎస్ బటన్ ప్రెస్ చేస్తే వారు ఉన్న ప్రాంతం వివరాలు దగ్గర్లో ఉన్న పోలీస్ స్టేషన్ కు డయల్ 112 నెంబరుకు చేరుతుందన్నారు. తద్వారా వెంటనే పోలీసులు అప్రమత్తమై సంఘటన స్థలానికి చేరుకొని వారికి రక్షణ కల్పించే విధంగా చర్యలు చేపట్టడం జరుగుతుందన్నారు.

**"శక్తి యాప్" ను ఫోన్లో నిక్షిప్తం, ఉపయోగించే విధానం.**

- ముందుగా ఫోన్లో ఉన్న గూగుల్ ప్లే స్టోర్ (Google Play Store) ద్వారా "SHAKTI App" ను డౌన్లోడ్ చేసుకోవాలి.
- మీ వ్యక్తిగత వివరాలను నమోదు చేసుకోవాలి.
- ఓ.టి.పి. తో ఫోన్ నెంబర్ అనుసంధానం చేసుకోవాలి.
- అత్యవసర సమయంలో సంప్రదించవలసిన నెంబర్లను (Emergency Contacts) beforehand జోడించాలి.
- ఏదైనా ప్రమాదం జరిగితే, యాప్ ఓపెన్ చేసి SOS బటన్ పై ప్రెస్ చేస్తే, మీరు వున్న ప్రదేశాన్ని (Location) గుర్తించి పోలీసులు తక్షణమే స్పందిస్తారు.
- నైట్ షెల్టర్ల వివరాలు అందుబాటులో ఉంటాయి, జిల్లా కేంద్రంగా సఖీ ఒన్ స్టాప్ సెంటర్ వివరాలు అందుబాటులో వుంటాయి.

**శక్తి యాప్ యొక్క ముఖ్య ప్రయోజనాలు:**

- .అత్యవసర సహాయం - మహిళలు ఏదైనా ఆపదలో ఉన్నప్పుడు, ఈ యాప్ ద్వారా పోలీసులకు వెంటనే సమాచారం ఇవ్వవచ్చు.
- .ఒక క్లిక్ %బూూ% అలర్ట్ - ఒక్క క్లిక్ నొక్కితే పోలీసులకు, కుటుంబసభ్యులకు, (లేదా) స్నేహితులకు అప్రమత్తమైన సందేశం వెళ్ళిపోతుంది.
- .జియో - లోకేషన్ ట్రాకింగ్ - అత్యవసర పరిస్థితుల్లో, పోలీస్ కంట్రోల్ రూమ్ మహిళ ఉన్న ప్రదేశాన్ని తక్షణమే గుర్తించి




సహాయం అందించగలదు.

- .నేరం నివేదిక (%జశీఎజూశ్రీఖఐత్ం =వస్త్రఐర్తీఢ్అశీఅ%) - వేధింపు, లైంగిక దాడి, ఎవరైనా శారీరకంగా హాని కలిగించినప్పుడు, మహిళలు ఈ యాప్ ద్వారా నేర సమాచారాన్ని అధికారులకు తెలియజేయవచ్చు.
- .సమాచార అవగాహన - మహిళా హక్కులు, రక్షణ చట్టాలు, మరియు ప్రభుత్వ నిబంధనల గురించి పూర్తి వివరాలు పొందవచ్చు.
- ప్రత్యక్ష పోలీస్ సహాయం - సమీపంలోని పోలీస్ స్టేషన్ సమాచారం, హెల్ప్ లైన్ నంబర్లను యాప్ లో పొందుపరిచారు.

బాపట్ల జిల్లాలో శక్తి బృందాలను ఏర్పాటు చేయడం జరిగిందని ఎస్పీ తెలిపారు. ఒక్కొక్క బృందంలో 6 గురు సభ్యులు ఉంటారన్నారు. ప్రతి బృందానికి ఒక ఎస్సై ఇన్చార్జిగా ఉంటారన్నారు. ప్రస్తుతం బాపట్ల జిల్లాలోని రేపల్లె, చీరాల, బాపట్ల సబ్ డివిజన్ ల పరిధిలలో మూడు బృందాలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. జిల్లాలోని మహిళలు, బాలికలు, విద్యార్థినులు, ఉద్యోగినులు, గృహిణులు అత్యవసర పరిస్థితుల్లో రక్షణ అవసరమైన వారు "శక్తి యాప్" వినియోగించుకొని శక్తి బృందాల ద్వారా మరింత భద్రత పొందవచ్చునన్నారు. మహిళలు, చిన్నారులు తమకు ఎదురయ్యే వివిధ పిర్యాదులు, ఇబ్బందుల పై పోలీసు వారి సహాయం కొరకు "శక్తి యాప్" వినియోగించుకోవాలన్నారు. దగ్గరలోని పోలీస్ స్టేషన్ కు వేగవంతంగా సమాచారం చేరడంతో పోలీసు సిబ్బంది తక్షణం స్పందించి శర వేగవంతంగా సంఘటన స్థలానికి చేరుకొని కావలసిన సహాయం, సహకారం అందిస్తారన్నారు. కావున జిల్లాలో ప్రతీ ఒక్క మహిళ, విద్యార్థినిలు, బాలికలు, ఉద్యోగినులు, గృహిణులు తమ యొక్క ఫోన్ లలో "శక్తి యాప్" ను నిక్షిప్తం(డౌన్లోడ్) చేసుకోవాలని జిల్లా ఎస్పీ సూచించారు

# అభివృద్ధిలో అగ్రగామిగా నిలపడమే ఏలూరి లక్ష్యం..

## ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రధమ ప్రాధాన్యం



రాయల్ జర్నలిజం(బాపట్ల) మార్చి 14 : రాష్ట్రంలో పర్చూరు నియోజకవర్గాన్ని అన్ని రంగాలలో అగ్రగామిగా నిలపడమే తన లక్ష్యమని విజనరీ లీడర్ అవార్డు గ్రహీత ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు పేర్కొన్నారు. శుక్రవారం ప్రజా దర్బార్ లో బాగంగా ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఏలూరి మాట్లాడుతూ ప్రజా సంక్షేమం అభివృద్ధికి పెద్దపీట వేస్తున్నట్లు ఎమ్మెల్యే ఏలూరి పేర్కొన్నారు. అస్తవ్యస్తం గా ఉన్న పాలనను ముఖ్యమంత్రి చంద్రబాబు గాడిలో పెట్టేందుకు అహర్నిశలు కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. అపారా అనుభవం విజన్ కలిగిన చంద్రబాబు నేతృత్వంలో రాష్ట్రం సుభిక్షంగా ఉంటుందని ఎమ్మెల్యే ఏలూరి పేర్కొన్నారు. అభివృద్ధి సంక్షేమ దిశగా పనిచేశానన్నారు. రాష్ట్ర పునర్నిర్మాణానికి చంద్రబాబు యజ్ఞం చేస్తున్నారన్నారు. అహర్నిశలు రాష్ట్ర అభివృద్ధికి పాటుపడుతున్నారని వివరించారు. చంద్రబాబును స్ఫూర్తిగా తీసుకొని ప్రతి ఒక్కరు పని చేయాల్సిన ఆవశ్యకత ఉందన్నారు. సీఎం చంద్రబాబు సహకారంతో నియోజకవర్గాన్ని రాష్ట్రంలో ఒక రోల్ మోడల్ గా నిలిపేందుకు కృషి చేస్తానన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి అభివృద్ధి సంక్షేమ పథకాలు అందిస్తానన్నారు.

**జన సేనానికి శుభాకాంక్షలు...**

జనసేన పార్టీ 12వ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని అధినేత , డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, నేతలు, కార్యకర్తలకు శుభాకాంక్షలు తెలిపారు. ఏపీ ఆర్థిక, సామాజిక అభివృద్ధికి జనసేన చిత్తశుద్ధితో పనిచేస్తోందన్నారు. రాష్ట్రాభివృద్ధిలో జనసేన కీలకం పాత్ర పోషించిందన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కారానికి శ్రీకారం చుట్టిన వేగేశన



రాయల్ జర్నలిజం(బాపట్ల) మార్చి 14 : రానున్న రోజుల్లో నియోజకవర్గం మొత్తం పర్యటించి ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిస్కరించే దిశగా అడుగులు వేయనున్నానని నియోజకవర్గ శాసనసభ్యులు వేగేశన నరెంద్రవర్మ రాజు అన్నారు. శుక్రవారం స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయములో జరిగిన విలేకరుల సమావేశం లో ఆయన మాట్లాడుతూ మార్చి 24వ తేది నుండి వారం లో ఒక రోజు ఒక వార్డు, ఒక్క పంచాయితీలో పర్యటించి ప్రజలసమస్యలను స్వయంగా తెలుసుకొని పరిష్కార మార్గం చూస్తామని, అదేవిదముగా ఆయా ప్రాంతాలలో పార్టీ ని బలోపేతం చేయటం తో పాటు, ప్రభుత్వ విధి విదానాలను ప్రజల కు తెలియజేస్తూ అదేవిదంగా నియోజకవర్గం లోని ప్రత్తి ఒక్క వార్డు, ప్రతి ఒక్క పంచాయితీ లో పర్యటించే కార్యక్రమం నిర్వహించనున్నట్లు వేగేశన నరెంద్రవర్మ తెలిపారు. ఈ కార్యక్రమానికి ప్రజలందరూ తమ వంతు సహకారాన్ని అందించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమములో పట్టణ అధ్యక్షులు గొల్లపల శ్రీనివాసరావు, ముక్కామల శివ తో పాటు పలువురు పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# బాధితులకు అండగా సీఎం సహాయనిధి



రాయల్ జర్నలిజం(బాపట్ల) మార్చి 14 : స్థానిక పట్టణం కు చెందిన అర్హులైన ఆరుగురు లబ్ధిదారులకు వైద్య ఖర్చుల సహాయార్థం బాపట్ల ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం లో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సంక్షేమ నిది సీఎం రిలీఫ్ ఫండ్ నుండి వచ్చిన సి.ఎం.ఆర్.ఎఫ్ చెక్కులను స్థానిక దగ్గుమల్లివారి పాలెంకు చెందిన దాసరి మురళి కి రూ.1,01,707/-, రైలు పేటకి చెందిన షేక్ మస్తాన్ వలి కి రూ. 74,398/-, ఇమ్మడిశెట్టి వారి పాలెం కి చెందిన ఇమ్మడిశెట్టి మురళీకృష్ణ కి రూ. 56,365/-, చిల్లర గొల్లపాలెంకి చెందిన ఆవుల వెంకటేశ్వర్లు కి రూ.45,000/, అన్నవరం మాధవరావు కి రూ.42,000/-, జి హరి ప్రకాష్ కి రూ.18,000/- మొత్తం రూ.3,37, 470/- ల చెక్కులను లబ్ధిదారులకు బాపట్ల నియోజకవర్గ శాసన సభ్యులు వేగేశన నరేంద్ర వర్మ రాజు చేతులమీ దుగా అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ వైద్యశాలలో కూడా కార్పొరేట్ స్థాయి వైద్యం అందిస్తుందని మెరుగైన వైద్య నిమిత్తం వివిధ ప్రైవేట్ వైద్యశాలలో చికిత్స పొందిన బాధితులకు వారు చెల్లించిన నగదు రసీదులను ముఖ్య మంత్రి సహాయనిధికి దరఖాస్తు చేసుకుంటే విచారించిన అనంతరం క్షతగాత్రులకు ముఖ్యమంత్రి సహాయ నిధిని కూటమి ప్రభుత్వం అందిస్తుంది అన్నారు. ప్రతి ఒక్కరి ఆరోగ్యాన్ని పరిరక్షించడంతోపాటు మెరుగైన సమాజాన్ని అందించాలనే ఆలోచన విధానంతో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారు పనిచేస్తున్నారని ఆయన సేవలు రాష్ట్రానికి ఎంతో ఉపయోగ పడు తున్నాయి అని అన్నారు.అనారోగ్యంతో బాధప డుతూ కార్పొరేట్ స్థాయిలో వైద్యం పొందలేని బాధితులకు ముఖ్యమంత్రి సహాయనిది అండగా నిలుస్తుందని బాపట్ల శాసనసభ్యులు వేగేశన నరేంద్ర వర్మ రాజు అన్నారు.ముఖ్యమంత్రి సహాయ నిధి అందించిన ముఖ్యమంత్రి చంద్రబాబుకు,బాపట్ల ఎమ్మెల్యే నరేంద్ర వర్మ రాజు గారికి బాధితులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బాపట్ల పట్టణ అధ్యక్షులు గొలపల శ్రీనివాసరావు, మందపాటి ఆంధ్రేయ మరియు తెలుగుదేశం, జనసేన, బిజెపి పార్టీల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# పాడి పరిశ్రమ అభివృద్ధికి చర్యలు




రాయల్ జర్నలిజం కుప్పం, మార్చి 14 : చిత్తూరు జిల్లా కుప్పం నియోజకవర్గంలోని పాడి పరిశ్రమ అభివృద్ధికి రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు చర్యలు చేపట్టారని కడ పిడి వికాస్ మర్మత్ పేర్కొన్నారు. కుప్పం మండలంలోని దాసేగా నూరులో పశు సంవర్ధక శాఖ ద్వారా రాష్ట్రీయ గోకుల్ మిషన్ ఆధ్వర్యంలో ఆవులకు ఉచిత కృత్రిమ గర్భధారణ సీరం ఇంజక్షన్ల కార్యక్రమాన్ని నిర్వహించారు. రూ.1300 విలువచేసే లింగ నిర్ధారిత కృత్రిమ గర్భధారణ సీరం ఇంజక్షన్లను పాడి ఆవులకు ప్రభుత్వం తరఫున ఉచితంగా వేస్తున్నట్లు ఓ ప్రకటనలో తెలిపారు.

# ఆవిర్భావ దినోత్సవంకి భారీ సంఖ్యలో తరలి వెళ్లిన జనసేనాలు..

సీతానగరం :పిఠాపురం వేదికగా జరుగుతున్న జనసేన పార్టీ 12వ ఆవిర్భావ దినోత్సవం జయకేతనానికి రాజానగరం నియోజకవర్గంలోని రాజనగరం ,కోరుకొండ, సీతానగరం మండలం నుండి శుక్రవారం భారీ సంఖ్యలో జనసైనికులు బస్సుల్లో తరలి వెళ్లారు. అలాగే సీతానగరం మండలంలోని రఘుదేవ పురం గ్రామం నుండి తరలి వెళ్లే బస్సులకు జండా ఊపి ప్రారంభించిన జనసేన పార్టీ రాజానగరం నియోజకవర్గ నాయకులు గుర్రాల చలాం . అలాగే జనసేన పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని పిఠాపురం లోని చిత్రాడ లో నిర్వహిస్తున్న సందర్భంగా రాజానగరం ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ కీలకంగా మారారు. జనసేనాని, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఆశయాల సాధనలో మమేకమై ముందుకు సాగుతున్న ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ . జయ కేతనం సభను విజయవంతం చేయడానికి అహర్నిశలు కష్టపడ్డారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు ,వీర మహిళలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.



# ఈ కాలంలోనూ ఇంకా సంతకాలేంటి.. రాజ్యసభ ఛైర్మన్‌కు రాజమౌళి తండ్రి సంచలన లేఖ

అమరావతి : టాలీవుడ్ రచయిత, ఎంపీ విజయేంద్ర ప్రసాద్.. రాజ్యసభ ఛైర్మన్‌కు లేఖ రాస్తూ.. సభ నిర్వహణకు సంబంధించిన పలు సూచనలు చేశారు. సభ జరిగే చర్చల్లో సభ్యులు మెరుగైన వాదనలు వినిపించేందుకు టెక్నాలజీ వినియోగానికి అనుమతించాలని ఆయన సూచించారు. రాజ్యసభ నిర్వహణకు మెరుగుకు మొత్తం ఐదు అంశాలతో జగదీప్ ధనడ్‌కు ఆయన లేఖ రాశారు. రాజ్యసభకు నామినేట్ అయి రెండున్నరేళ్లు పూర్తికాగా. ఈ కాల వ్యవధిలో పార్లమెంట్‌లో తనకు ఎదురైన అనుభవాలను వివరించారు.రాజ్యసభ ఛైర్మన్ జగదీప్ దనడ్‌కు రచయిత, రాజమౌళి తండ్రి విజేయంద్ర ప్రసాద్ లేఖ రాశారు. పెద్దల సభను మరింత హుందాగా, బాధ్యతాయుతంగా ఎలా నిర్వహించాలో సూచనలు చేసిన ఆయన.. చాలా మంది సభ్యులు చర్చల్లో పాల్గొనకపోవడంపై ఆవేదన వ్యక్తం చేశారు. అలాగే, ఆధునిక సాంకేతికత కొత్త పుంతలు తొక్కుతున్న ఈ కాలంలోనూ ఇంకా రిజిస్టర్‌లో సంతకాలు ఏంటి? అని.. టెక్నాలజీని వినియోగించుకోవాలని సూచించారు. రాజ్యసభలోని ప్రతి ద్వారం వద్ద ఫేస్ ఐడెంటిఫికేషన్ కెమెరాలను ఏర్పాటు చేసి సభ్యుల ఉనికి ఖచ్చితంగా నమోదు చేయాలని, దీంతో ఎంట్రీ, ఎగ్జిట్‌లను తెలియజేస్తుందన్నారు. సభ్యులు సభలో ఉన్నప్పుడు మాత్రమే కాదు.. కార్యకలాపాల ఖచ్చితమైన రికార్డను ఇది నిర్ధారిస్తుందన్నారు. స్టార్ గుర్తు ఉన్న ప్రశ్నలపై వివరణాత్మక చర్చ జరగాలని కోరారు. 'ముందురోజు ప్రశ్నలను అడిగిన సభ్యులకు మాత్రమే కాకుండా రాజ్యసభ సభ్యులందరికీ లిఖితపూర్వక సమాధానాలను అందించాలి... ఇది సభ్యులు ప్రతిస్పందనలను క్షుణ్ణంగా సమీక్షించడానికి, మరింత అర్థవంతమైన, సమాచారం ఉన్న అనుబంధ ప్రశ్నలను సంధించడానికి వీలు కల్పిస్తుంది' అని ఆయన సూచించారు.ఇదే సమయంలో తరచుగా సభా కార్యక్రమాల్లో ఏర్పడుతోన్న అంతరాయాలపై కూడా ఆయన స్పందించారు. ఇది అనవసరమైన గందరగోళానికి దారితీస్తుందని, ఒక అంశంపై సభ్యులు తమ అభిప్రాయాలను వ్యక్తం చేయడానికి అవకాశం ఇవ్వరని అన్నారు. దీనికి ఉదాహరణగా "రెండేళ్ల కిందట జరిగిన ఒక చర్చలో మాజీ ప్రధాని హెచ్‌డీ దేవెగౌడ కావేరీ నదీజలాలపై మాట్లాడుతుండగా.. తమిళనాడుకు చెందిన మరో ఎంపీ జోక్యం చేసుకున్నారు.. దీనిపై గందరగోళం కొనసాగుతుండగా కర్ణాటక, తమిళనాడు ఎంపీలు ఒకరిపై ఒకరు అరుస్తూనే ఉన్నారు.. సభలో పరిస్థితి అదుపులోకి తీసుకొచ్చేందుకు ఛైర్మన్‌ను 10 నిమిషాలు పట్టింది. ఆ సమయానికి, చర్చ ఉద్దేశం నీరుగారిపోయింది' అని పేర్కొన్నారు.'అటువంటి సందర్భాలలో ఆరుగురు ప్యానెల్ స్పీకర్లలో ఒకరిని ఛైర్మన్ ఎంచుకోవాలి.. వీరికి ఇరు పక్షాలతో రాజకీయంగా సంబంధం ఉండదు. సాధారణంగా సభ ఉదయం 11 గంటలకు ప్రారంభమవుతుంది. ఎంపికచేసిన ప్యానెల్ స్పీకర్ అధ్యక్షతన ఉదయం 9 గంటలకు సభ ప్రారంభం కావాలని ప్రతిపాదించాలి.. ఈ సమయంలో ఆసక్తి ఉన్నవారు చర్చలో పాల్గొంటారు' అని విజయేంద్ర ప్రసాద్ తెలిపారు.దీంతో పాటు సభలో సాంకేతిక పరిజ్ఞానాన్ని సమర్థవంతంగా ఉపయోగించడం గురించి కూడా ఆయన సూచనలు చేశారు. సభ్యులు టేబుల్ వద్ద ట్యాబును పెట్టుకోడానికి అనుమతిం చాలన్నారు. తద్వారా టెలివిజన్, మానిటర్‌లతో కనెక్ట్ అయి, తాము చెప్పడానికి ప్రయత్నిస్తున్న అంశాన్ని ఫోటోలు, గ్రాఫిక్ సాయంతో వివరించడానికి సహాయపడతుందని రాజ్యసభ ఎంపీ తన లేఖలో అభిప్రాయపడ్డారు.

# ఏపీలో పింఛన్ తీసుకునేవారికి గుడ్‌న్యూస్.. ఆ రూల్ రద్దు , ఇక నో టెన్షన్.. కీలక ప్రకటన



అమరావతి : ఆంధ్రప్రదేశ్‌లో పింఛన్‌లకు సంబంధించి మంత్రి కొండపల్లి శ్రీనివాస్ కీలక ప్రకటన చేశారు. పింఛన్‌లు అంశంపై శాసనమండలిలలో ప్రశ్నోత్తరాల సమయంలో ఆసక్తికర చర్చ జరిగింది. రాష్ట్రంలో పింఛన్లను వివిధ కారణాలతో తొలగించారని.. దాదాపు రెండు లక్షల పెన్షన్లు తగ్గించారని, అలాగే 13 పాయింట్ల వెరిఫికేషన్ గురించి వైఎస్సార్‌సీపీ సభ్యులు ఆరోపించారు. మంత్రి కొండపల్లి శ్రీనివాస్ దీనిపై స్పందించి క్లారిటీ ఇచ్చారు. 13 పాయింట్ల వెరిఫికేషన్ రూల్ పాటించడం లేదన్నారు.ఆంధ్రప్రదేశ్‌లో ఎన్టీఆర్ భరోసా పథకం కింద పింఛన్‌ల అంశంపై మంత్రి కొండపల్లి శ్రీనివాస్ కీలక ప్రకటన చేశారు. శాసనమండలిలో రాష్ట్రవ్యాప్తంగా రెండు లక్షల పెన్షన్లు తగ్గించారని.. దివ్యాంగుల కోటాలో కూడా పింఛన్‌లు తగ్గించారని వైఎస్సార్‌సీపీ సభ్యులు ఆరోపించారు. రాష్ట్రవ్యాప్తంగా ఏవేవో కారణాలు చెప్పి పింఛన్‌లు తొలగిస్తున్నారని.. పేదలకు ఇచ్చే పింఛన్‌ల విషయంలో ఇలా ప్రతిది వెతికి మరీ చూడటం సరికాదన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు కూడా వైఎస్సార్‌సీపీ సానుభూతిపరులకు పని చేయొద్దని చెప్పారంటూ ఘాటు వ్యాఖ్యలు చేశారు.అయితే పైకి 14వేల పింఛన్లు తగ్గించినట్లు చెబుతున్నా.. ప్రభుత్వం ఇచ్చి లెక్కల ప్రకారం రెండు లక్షలు పింఛన్లు తగ్గించినట్లు అర్థమవుతోందన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కొత్త పింఛన్‌లు ఇచ్చారా లేదా.. గత ప్రభుత్వ హయాంలో 13 లక్షల కొత్త పింఛన్‌లు ఇచ్చినట్లు వారు తెలిపారు. అసలు పింఛన్ల తొలగింపు కోసం ఎలాంటి విధానాలు పాటిస్తున్నారని మరో సభ్యుడు ప్రశ్నించారు. దివ్యాంగుల విషయంలో కూడా నిబంధనలు పెట్టారన్నారు.వైఎస్సార్‌సీపీ సభ్యులు పింఛన్ల విషయంలో అడిగిన ప్రశ్నలకు మంత్రి కొండపల్లి శ్రీనివాస్ సమాధానం ఇచ్చారు. అసలు పింఛన్‌లు ఇవ్వడాన్ని ప్రారంభించింది ఎన్టీఆర్ అన్నారు. పింఛన్‌లను రూ.200 నుంచి రూ.వెయ్యి, ఆ తర్వాత రూ.2వేలు టీడీపీ ప్రభుత్వ హయాంలో పెంచారన్నారు. ఆ తర్వాత రూ.3వేల నుంచి రూ.4వేలకు తమ ప్రభుత్వమే పెంచిందన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 13శాతం జనాభాకు పింఛన్ అందిస్తున్నామని.. '2019 నుంచి 2024 వరకూ గత ప్రభుత్వం 24 లక్షల పెన్షన్లు తగ్గించారు' అని వివరించారు.'మేము 13 పాయింట్ల వెరిఫికేషన్ చేయడం లేదు. రెండు లక్షల పెన్షన్లు తగ్గించామనేది అబద్ధం.. మా ప్రభుత్వం వచ్చిన తర్వాత లక్షా ఎనభై వేల మంది చనిపోయారు. 14 వేల పెన్షన్లు తొలగించిన వారిలో శాశ్వత వలసదారులే ఎక్కువమంది ఉన్నారు. గత ప్రభుత్వంలో అనర్హులకి పింఛన్‌లు ఇచ్చారు.. హెల్త్ పెన్షన్‌కు ఎప్పుడైనా అర్జీ పెట్టుకోవచ్చు. కడప జిల్లాలో 3000పైగా దివ్యాంగుల పెన్షన్లున్నాయి.. కలెక్టర్ తనిఖీ చేస్తే కేవలం 1300 మంది మాత్రమే అర్హులని తేలింది' అని వివరించారు మంత్రి శ్రీనివాస్. ప్రధానంగా 13 పాయింట్ల వెరిఫికేషన్ చేయడం లేదని ప్రకటించి క్లారిటీ ఇచ్చారు.. ఇకపై 13 పాయింట్ల తనిఖీ గురించి టెన్షన్ అవసరం లేదు. అంతేకాదు ఏపీ ప్రభుత్వం స్వాప్ పింఛన్ విధానాన్ని కూడా అమలు చేస్తోంది.. పింఛన్ తీసుకునే భర్త చనిపోతే భార్యకు ఆ తర్వాత నెల నుంచి పింఛన్ అందించే విధానాన్ని తీసుకొచ్చారు. అంతేకాదు పింఛన్ బదిలీకి కూడా అవకాశం కల్పించారు. ఇలా పింఛన్‌కు సంబంధించి కీలక మార్పులు చేశారు.

# జీహెచ్‌ఎంసీ కఠిన చర్యలు.. ఆ ఆసుపత్రిని సీజ్ చేసిన అధికారులు..

హైదరాబాద్: గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ కాచిగూడలోని ప్రతిమ ఆసుపత్రిని పన్నులు చెల్లించనందుకు సీజ్ చేశారు. గత రెండు సంవత్సరాలుగా ఆస్తి పన్ను చెల్లించాలని కోరుతున్నా ఆసుపత్రి యాజమాన్యం స్పందించడం లేదని అధికారులు పేర్కొన్నారు. దీనిలో భాగంగానే అధికారులు ఆసుపత్రిని సీజ్ చేసినట్లు పేర్కొన్నారు. అయితే తమకు మూడు రోజులు గడువు కావాలని కోరతడంతో ఆసుపత్రికి అంటించిన నోటీసులను అధికారులు తొలగించారు. దీనికి సంబంధించి పూర్తి వివరాలు ఇలా ఉన్నాయి.కాచిగూడలోని ప్రతిమ ఆసుపత్రిని జీహెచ్‌ఎంసీ అధికారులు సీజ్ చేశారు. ప్రారర్టీ టాక్స్ చెల్లించడం లేదనే కారణంతో అధికారులు ఆసుపత్రిని సీజ్ చేశారు. తర్వాత యాజమాన్య తమకు మూడు రోజులు గడువు ఇవ్వాలని విజ్ఞప్తి చేయడంతో ఆసుపత్రికి అంటించిన నోటీసులను తొలగించారు. గత రెండు సంవత్సరాలుగా ఆస్తి పన్ను చెల్లించాలని కోరుతున్నా ఆసుపత్రి యాజమాన్యం స్పందించడం లేదని అధికారులు పేర్కొన్నారు. ఈ కారణంగానే.. జీహెచ్‌ఎంసీ అసిస్టెంట్ కమిషనర్లు, రెవెన్యూ, ఎన్‌ఫోర్స్‌మెంట్ సిబ్బంది.. ప్రతిమ ఆసుపత్రికి చేరుకొని.. పలు కంప్యూటర్ పరికరాలతో పాటు.. ఫర్నీచర్‌ను కూడా సీజ్ చేశారు.2022 అక్టోబర్ నుంచి ప్రతిమ యాజమాన్యం ప్రాపర్టీ టాక్స్ చెల్లించడం లేదని అధికారులు తెలిపారు.. తాము ఎన్నిసార్లు నోటీసులు జారీ చేసినా పట్టించుకోవడం లేదన్నారు. చివరి సారిగా గత నెలలో నోటీసులు జారీ చేసినా పట్టించుకోలేదని పేర్కొన్నారు. కాచిగూడ ఆసుపత్రికి గత రెండు సంవత్సరాలలో రూ.37.35 లక్షలకు పైగా ఆస్తి పన్ను బకాయిలు ఉన్నాయి. యాజమాన్యం విజ్ఞప్తి మేరకు మూడు రోజులు సమయం ఇచ్చామని అధికారులు వెల్లడించారు.హైదరాబాద్ అంతటా డిఫాల్టర్ల నుండి పెండింగ్‌లో ఉన్న ఆస్తి పన్నులను వసూలు చేయడానికి జీహెచ్‌ఎంసీ ముమ్మరం చేసిన ప్రయత్నాలలో భాగంగా ఈ చర్య జరిగింది. గత నెలలో.. ప్రభుత్వ సంస్థ ప్రఖ్యాత తాజ్ బంజారా హోటల్‌ను రూ. 1.40 కోట్లకు పైగా ఆస్తి పన్ను బకాయిలు చెల్లించలేదని పేర్కొంటూ స్వాధీనం చేసుకుంది. హోటల్ యాజమాన్యానికి పదే పదే హెచ్చరికలు, అనేక నోటీసులు జారీ చేసినప్పటికీ.. బకాయి ఉన్న పన్ను మొత్తాన్ని చెల్లించడంలో విఫలమైన తర్వాత ఈ చర్య తీసుకోబడింది. హోటల్ తర్వాత.. హైదరాబాద్‌లోని ఇతర ఆస్తులపై కూడా జీహెచ్‌ఎంసీ చర్యలు తీసుకోనుంది.ఆర్థిక సంవత్సరం ముగింపు దశకు చేరుకోవడంతో.. గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ మార్చి నాటికి అదనంగా రూ. 600 కోట్ల ఆదాయాన్ని సేకరించే ప్రయత్నాలను ముమ్మరం చేసింది. గత వారంలో ప్రైవేట్ ఆసుపత్రులు, విద్యాసంస్థలు, హోటళ్ళు.. బకాయిలు ఉన్న వాణిజ్య సముదాయాలతో సహా 100 భవనాలకు తాళాలు వేయడం ద్వారా అధికారులు డిఫాల్టర్లపై కఠిన చర్యలు తీసుకుంటున్నారు. హైదరాబాద్‌లో భారీగా ఆస్తి పన్ను బకాయిలు




జూబ్లీ హిల్స్ సర్కిల్‌లో 700 భవనాలు, ఖైరతాబాద్‌లో ..650, గోషామహల్‌లో 550, బేగంపేటలో 280, సరూర్‌నగర్‌లో 180, అంబర్‌పేటలో 140, మెహదీపట్నంలో 150 భవనాలు ప్రధాన డిఫాల్టర్లుగా ఉన్నాయి. 4,000 భవనాలు ఒక్కొక్కటి రూ.5 లక్షలకు పైగా ఆస్తి పన్ను చెల్లించాల్సి ఉంది. మొత్తం మీద.. చెల్లించని పన్నులు రూ.4,000 కోట్ల పెండింగ్‌లో ఉన్నాయి. ప్రభుత్వ భవనాలు అతిపెద్ద డిఫాల్టర్లలో ఉన్నాయి. పంజాగుట్టలోని ఒక ప్రముఖ ప్రభుత్వ ఆసుపత్రి అనేక కోట్లు బకాయిపడగా.. బంజారాహిల్స్‌లోని రోడ్ నంబర్ 12లోని ఒక ప్రభుత్వ కార్యాలయం రూ.1 కోటి ఆస్తి పన్ను బకాయి ఉంది. హైదరాబాద్‌లో వరుసగా రెండు సంవత్సరాలు పన్నులు చెల్లించిన 3.09 లక్షల మంది ఆస్తి యజమానులు ఈ సంవత్సరం డిఫాల్ట్ అయ్యారు. %+నవీజ% పెండింగ్ బకాయిలకు మరో రూ. 600 కోట్లు జోడించబడ్డాయి.

# ఏపీలో నిరుద్యోగులకు గుడ్‌న్యూస్.. వారికి రూ.3 లక్షల జీతంతో ఉద్యోగాలు.. 6 నెలలు ఉచిత శిక్షణ ఇస్తారు




అమరావతి : ఏపీలో నిరుద్యోగులకు ప్రభుత్వం అద్భుత అవకాశం కల్పించింది. ఏకంగా నెలకు రూ.3లక్షల జీతంతో ఉద్యోగ అవకాశాలు కల్పిస్తోంది.. దీనికి సంబంధించి ఆరు నెలల పాటూ శిక్షణ కూడా ఉంటుంది. ఈ ట్రైనింగ్‌లో జర్మనీ లాంగ్వేజ్ కూడా నేర్పిస్తారు.. అనంతరం వీసాలు కూడా ఇప్పించి ఉద్యోగ అవకాశం కల్పిస్తారు. ఈ మేరకు జిల్లా స్కిల్ డెవలప్‌మెంట్ ఆఫీసర్ కీలక ప్రకటన చేశారు.ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నిరుద్యోగ యువతకు స్కిల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ద్వారా ఆయా రంగాల్లో శిక్షణ ఇస్తున్నారు. అలాగే జాబ్ మేళాలను కూడా నిర్వహిస్తున్నారు. జిల్లాలు, నియోజకవర్గాల వారీగా జాబ్ మేళాలను నిర్వహిస్తున్నారు. ఈ జాబ్ మేళాల ద్వారా వేలమంది ఉద్యోగాలు సాధిస్తున్నారు. రాష్ట్రంలో మాత్రమే కాదు వివిధ రాష్ట్రాల్లో ఉద్యోగాలకు అవకాశాలు వస్తున్నాయి. అయితే విదేశాల్లో కూడా ఉద్యోగ అవకాశాలను కల్పిస్తోంది స్కిల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్. ఈ మేరకు విదేశాల్లో ఉద్యోగాల కోసం శిక్షణ అందించి.. అనంతరం ఉద్యగ అవకాశాలను కల్పిస్తున్నారు. ఈ మేరకు అనంతపురం జిల్లా స్కిల్ డెవలప్‌మెంట్ ఆఫీసర్ ప్రశాంత్ కుమార్ జర్మనీలో ఉద్యోగాలకు సంబంధించి కీలక ప్రకటన చేశారు.జర్మనీలో నెలకు సుమారు రూ.3లక్షల వరకు జీతం ఇచ్చే ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని జిల్లా స్కిల్ డెవలప్‌మెంట్ ఆఫీసర్ ప్రశాంత్‌కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. 'ఎవరైనా బీఎస్సీ నర్సింగ్ చేసి ఉంటే.. వారు నిరుద్యోగులు అయితే జర్మనీ లాంగ్వేజ్ నేర్పించి.. ఆరు నెలలపాటు శిక్షణ ఇచ్చి, వీసాలు కూడా ఇప్పించి ఉద్యోగాలు కల్పిస్తాము' అన్నారు. నర్సింగ్‌తో పాటుగా ఇంజనీరింగ్, డిప్లమో, ఇతర రంగాల్లో చదువు పూర్తి చేసిన నిరుద్యోగ యువతకు ఆరు నెలల పాటు శిక్షణ ఇచ్చి వీరికి కూడా జర్మనీలో ఉద్యోగాల కల్పనకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. నిరుద్యోగ యువతకు ఇది మంచి అవకాశమని.. అర్హత ఉన్నవాళ్లు 9988853335కు సంప్రదించాలన్నారు. అలాగే అనంతపురం జిల్లా కేంద్రంలో ఇటీవల నిర్వహించిన జాబ్‌మేళాలో ప్రైవేటు రంగంలో 2 వేల ఉద్యోగాలు కల్పించామన్నారు స్కిల్ డెవలప్‌మెంట్ ఆఫీసర్ ప్రశాంత్‌కుమార్. ప్రస్తుతం నిరుద్యోగ యువతకు కంప్యూటర్, ఏసీ టెక్నీషియన్స్, ప్లంబింగ్, టైలరింగ్, సర్వేయర్, ఫాబ్రికేటెడ్ వంటి రంగాల్లో 3 వేల మందికి మూడు నెలల పాటు శిక్షణ ఇస్తున్నామన్నారు. వీరందరికి శిక్షణ తర్వాత ఉపాధి అవకాశాలు కల్పించేందుకు చర్యలు చేపట్టినట్లు తెలిపారు. స్కిల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ శిక్షణ, ఉద్యోగ అవకాశాలకు సంబంధించిన వివరాల కోసం.. ఆసక్తి గల అభ్యర్థులు ఫోన్ నంబర్ 9988853335కు సంప్రదించాలని సూచించారు స్కిల్ డెవలప్‌మెంట్ ఆఫీసర్ ప్రశాంత్‌కుమార్.

# అర్ధరాత్రి వస్తారు.. గుట్టుచప్పుడు కాకుండా పని ముగించుకెళతారు, ఇదేందయ్యా!

నరసరావుపేట: పల్నాడు జిల్లా నరసరావుపేట ప్రజల్ని కొత్త టెన్షన్ వెంటాడుతోంది. వరుసగా జరుగుతున్న ఘటనలతో వారంతా ఆందోళనలో ఉన్నారు. సీసీ ఫుటేజ్ చూస్తే వారికి అసలు సంగతి తెలియలేదు. కొంతకాలంగా దొంగలు బైక్‌లను ఎత్తుకెళుతున్నారు.. ఏకంగా ఆటోను కూడా తీసుకెళ్లారు. బాధితులు పోలీసులకు ఫిర్యాదు చేయగా.. వారు సీరియస్‌గా తీసుకుని నిఘాను పెంచారు. అలాగే సీసీ ఫుటేజ్ ఆధారంగా దొంగల్ని గుర్తించే పనిలో ఉన్నారు పోలీసులు.నరసరావుపేట వాసుల్ని పెద్ద సమస్య వచ్చిపడింది.. అర్ధరాత్రిళ్లు వస్తున్నారు.. గుట్టుచప్పుడు కాకుండా పని ముగించుకెళుతున్నారు. కొంతకాలంగా వరుస ఘటనలతో సీసీ ఫుటేజ్ పరిశీలిస్తే కానీ అసలు మ్యాటర్ అర్థం కాలేదు.. దీంతో టెన్షన్ మొదలైంది. కొంతకాలంగా పల్నాడు జిల్లా నరసరావుపేటలో వాహనాల దొంగలు రెచ్చిపోతున్నారు. ఇళ్ల ముందు ఉంచిన బైక్‌లు, ఆటోలే లక్ష్యంగా దొంగతనాలు చేస్తున్నారు. వరుస చోరీలతో పట్టణంలో జనాలు ఆందోళనలో ఉన్నారు.నరసరావుపేట వన్‌టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని రామిరెడ్డిపేటలో శావల్యాపురం బొందిలిపాలేనికి చెందిన వీరాంజనేయులు ఐదు నెలలుగా లేడీస్ హాస్టల్ నిర్వహిస్తున్నాడు. ఆయన బైక్‌ను రెండు రోజుల క్రితం అర్ధరాత్రి ఇద్దరు



యువకులు వచ్చి ఎత్తుకెళ్లారు. ఈ సీన్ మొత్తం ఆ దగ్గరలో ఉన్న సీసీ కెమెరాలో నమోదయ్యాయి. ఈ ఘటనపై బాధితుడు వీరాంజనేయులు పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. అదే రోజు పట్టణంలోని ప్రకాష్‌నగర్‌లో ఆరవై అడుగుల రోడ్డు మూడో లైనులో మరో చోరీ జరిగింది. అక్కడ స్థానికుడైన కటకల నాగరాజు ఆటోను రాత్రి దొంగలు ఎత్తుకెళ్లారు.. ఆయన కూడా వెంటనే పోలీసుస్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. అలాగే ఈ నెల 11 క్రిస్టియన్‌పాలేనికి చెందిన సురేంద్రబాబు నరసరావుపేట రైల్వేస్టేషన్ ఆవరణలో తన బైక్‌ను పార్క్ చేసి వినుకొండ వెళ్లాడు.. ఆయన తిరిగొచ్చి చూసేసరికి బైక్ కనిపించలేదు.

దారి అడుగుతూ మహిళను ఢీకొన్న లారీ

బాపట్లలో రోడ్డు ప్రమాదం జరిగింది. లారీ డ్రైవరు దారి అడుగుతూ మహిళను ఢీకొట్టడంతో ఆమె చనిపోయింది. పాత బస్టాండ్ కూడలిలో 216 ఏ జాతీయ రహదారి దగ్గర ఈ ఘటన జరిగింది. పర్చూరు మండలం చెరుకూరుకు చెందిన నెల్లూరు శేషమ్మ( బాపట్లలో హనుమంతరావు నగర్ కాలనీలో కుమార్తె దగ్గరకు వెళ్లడానికి బస్సులో పాత బస్టాండ్ కూడలికి వచ్చా. ఆమె రోడ్డు దాటుతుండగా అదే సమయంలో రైల్వేస్టేషన్ రోడ్డు నుంచి పొన్నూరు వెళ్లడానికి దారి అడుగుతూ పాత బస్టాండ్ కూడలి వైపు వచ్చిన ధాన్యం లారీ వచ్చి మహిళను ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో లారీ చక్రాలు ఆమె మీద ఎక్కటంతో చనిపోయారు. లారీ డ్రైవర్‌ను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.. లారీ డ్రైవర్‌పై కేసు నమోదు చేశారు.

# 'నా పేరు మీదే రికార్డ్స్ ఉంటాయ్'.. మెగాస్టార్ చిరంజీవికి మరో అరుదైన గౌరవం



అమరావతి :టాలీవుడ్ అగ్ర కథానాయకుడు మెగాస్టార్ చిరంజీవికి హౌస్ ఆఫ్ కామన్స్ - యూకే పార్లమెంట్ లో గౌరవ సత్కారం జరగనుంది. నాలుగున్నర దశాబ్దాలుగా సినిమాల ద్వారా కళారంగానికి, సమాజానికి చేసిన సేవలకుగానూ, యూకేకు చెందిన అధికార లేబర్ పార్టీ పార్లమెంట్ మెంబర్ నవేందు మిశ్రా చిరంజీవి ని సన్మానించనున్నారు. మార్చి 19న జరిగే ఈ కార్యక్రమానికి సోజన్ జోసెఫ్, బాబ్ బ్లాక్ మన్ సహా ఇతర పార్లమెంట్ సభ్యులు హాజరుకానున్నారు. అదే వేదికపై బ్రిడ్జ్ ఇండియా సంస్థ, సినిమా మరియు ప్రజాసేవ.. దాతృత్వానికి చిరంజీవి చేసిన కృషిని గుర్తించి కల్చరల్ లీడర్షిప్ ద్వారా ప్రజాసేవలో ఎక్సలెన్స్ కోసం 'జీవిత సాఫల్య పురస్కారం' ప్రదానం చేయనున్నారు.బ్రిడ్జ్ ఇండియా సంస్థ అనేది యు.కె లో ఒక ప్రముఖ సంస్థ. ఇది పబ్లిక్ పాలసీని రూపొందించడానికి పనిచేస్తుంది. అలాగే వివిధ రంగాల్లోని వ్యక్తులు సాధించిన విజయాలు..వారు తమ చుట్టూ ఉన్న సమాజంపై చూపించిన ప్రభావం మరింత విస్తృతం కావాలనే ఉద్దేశంతో వారిని సత్కరిస్తుంతుంది. బ్రిడ్జ్ ఇండియా సంస్థ లైఫ్ టైమ్ ఆచీవ్‌మెంట్ అవార్డును తొలిసారిగా అందజేస్తోంది. దీనిని చిరంజీవి అందుకోనుండటం మరో విశేషం. ఇది మెగాస్టార్ కీర్తి కిరీటంలో మరో కలికితురాయిగా నిలుస్తుంది. యు.కె కు చెందిన పార్లమెంట్ సభ్యులు, బ్రిడ్జ్ ఇండియా వంటి ప్రఖ్యాత సంస్థ అంతర్జాతీయ వేదికపై చిరంజీవి ని సన్మానించటం, ఆయనకు లైఫ్ టైమ్ ఆచీవ్‌మెంట్ అవార్డ్ ఇవ్వటం అనేది ప్రత్యేకమైన సందర్భం.

# తిరుమల వెళ్లే భక్తులు వీళ్లతో జాగ్రత్తగా ఉండండి.. అమ్మో ఇదో కొత్త స్కెచ్, అసలు నమ్మొద్దు



అమరావతి : తిరుమల శ్రీవారి భక్తులకు ముఖ్యమైన గమనిక.. వీరితో జాగ్రత్తగా ఉండాలి. కొత్త స్కెచ్‌తో నిండా ముంచేస్తున్నారు.. వీరిని అసలు నమ్మొద్దు. జనవరిలో ఓ భక్తురాలికి టోకరా ఇవ్వగా తిరుమలలో పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ క్రమంలో వీరిపై నిఘా పెంచిన పోలీసులు అరెస్ట్ చేశారు. వీరిని తమిళనాడుకు చెందినవారిగా గుర్తించారు పోలీసులు. వీరి స్కెచ్ గురించి తెలిస్తే అవాక్కవుతారు.. జాగ్రత్తగా ఉండకపోతే మోసపోతారు.తిరుమల శ్రీవారిని దర్శించుకోవడం కోసం నిత్యం వేలాదిమంది భక్తులు తరలివస్తుంటారు. అయితే కొండపై దర్శనం కోసం వచ్చిన భక్తుల్ని టార్గెట్ చేస్తున్నారు ఇద్దరు. ఒంటరిగా ఉండేవాళ్లు, వృద్ధ భక్తులకు మత్తుమందు ఇచ్చి దోచేస్తున్నారు.. ఈ క్రమంలో ఇద్దర్ని తిరుమల పోలీసులు అరెస్ట్ చేశారు. ఈ ఏడాది జనవరి 5న శ్రీవారి ఆలయ తూర్పు మాడవీధిలోని గ్యాలరీలో ఓ భక్తురాలు కూర్చుని ఉన్నారు. ఇంతలో ఓ వ్యక్తి, మహిళ ఆమె దగ్గరకు వెళ్లి మాటలు కలిపారు. ఆమెకు దర్శనం చేయిస్తామని మాయ మాటలు చెప్పి నమ్మించారు.. మత్తు టాబ్లెట్లు ఇచ్చి ఆమె మెడలో తాళిబొట్టు చైన్, చెవి దిద్దులు ఎత్తుకెళ్లారు. ఆ తర్వాత బాధితురాలు తిరుమల టూటౌన్ పోలీసులకు ఫిర్యాదు చేయడంతో.. వారు సీసీ కెమెరాల ఫుటేజ్ పరిశీలించారు.సీసీ ఫుటేజ్ ఆధారంగా దర్యాప్తు ప్రారంభించగా.. కొందరు అనుమానితుల వీడియోలు, ఫొటోలతో తమిళనాడుకు చెందినవారిగా గుర్తించారు. ఈ క్రమంలో భక్తురాలి దగ్గర బంగారం చోరీ చేసిన వారుతమిళనాడులోని విల్లుపురానికి చెందిన విజయ్‌కుమార్, అతని పిన్ని శారదగా తేలింది. తిరుమల పోలీసులు ప్రత్యేక నిఘాతో కాంచీపురంలో విజయకుమార్, శారదను అరెస్ట్ చేశారు. ఇద్దరు నిందితులు ఆలయాలకు వెళ్లే ఒంటరి వృద్ధ భక్తులను టార్గెట్ చేసుకుని చోరీలు చేస్తున్నారు.. వారితో మాటలు కలిపి ఆ తర్వాత ఆహారంలో నిద్ర మాత్రలు కలిపి ఇస్తున్నట్లు తేలింది. భక్తులు మత్తులోకి వెళ్లగానే వారి ఒంటిపై ఉండే బంగారు వస్తువులను దోచుకెళుతున్నట్లు తేలింది.ఈ ఇద్దరిపై ఇప్పటికే తమిళనాడులో చాలా కేసులు ఉన్నట్లు తేలింది.. అంతేకాదు గతంలో వీరిద్దరు జైలు శిక్షలూ అనుభవించినట్టు పోలీసుల దర్యాప్తులో గుర్తించారు. ఈ దగ్గరి నుంచి 21 గ్రాముల బంగారు ఆభరణాలు, రూ.45 వేల డబ్బులు, 3 సెల్‌ఫోన్లు, 6 మత్తు మాత్రలు, ఓ కారు స్వాధీనం చేసుకున్నారు. తమిళనాడులోని మూడు జిల్లాల పోలీసులు వీరి కోసం గాలిస్తున్న క్రమంలో తిరుమల పోలీసులకు దొరికిపోయారు. తిరుమలకు వచ్చే భక్తులు జాగ్రత్తగా ఉండాలని.. అపరిచితుల మాటలు నమ్మొద్దని, ఎవరిపైనైనా అనుమానం ఉంటే వెంటనే విజిలెన్స్, పోలీసులకు సమాచారం ఇవ్వాలని సూచించారు.

# టీటీడీ అద్భుత అవకాశం.. ఈ నెల 15న అసలు మిస్ కావొద్దు, తొలిసారి ప్రత్యేకంగా

అమరావతి : టీటీడీ అమరావతితో పాటుగా చుట్టుపక్కల ప్రాంతాల ప్రజలకు అద్భతు అవకాశం కల్పించింది. వెంకటపాలెంలోని టీటీడీ ఎస్వీ ఆలయంలో మార్చి 15న జరుగనున్న శ్రీనివాస కళ్యాణోత్సవం ఏర్పాట్లు చేశారు. భక్తుల రద్దీకి తగ్గట్లుగా ఏర్పాట్లు చేశారు. భక్తులకు ఇబ్బంది లేకుండా క్యూలైన్లు, ట్రాఫిక్, పార్కింగ్, లైటింగ్, అలంకరణలు, అన్నప్రసాదాలు, లడ్డూ ప్రసాదం, త్రాగునీరు, మజ్జిగ, పారిశుధ్య తదితర పనులు సకాలంలో పూర్తి చేస్తున్నారు.అమరావతి ప్రాంతవాసులకు టీటీడీ అద్భుత అవకాశం కల్పించింది. ఈ నెల 15న సాయంత్రం 6:30 నుంచి 8:30 గంటల వరకు అమరావతి రాజధాని వెంకటపాలెంలో శ్రీ వేంటేశ్వరస్వామివారి ఆలయ ప్రాంగణంలో శ్రీనివాస కళ్యాణాన్ని నిర్వహిస్తున్నారు. ఈ వేడుకను అత్యంత వైభవంగా నిర్వహించడానికి అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు టీటీడీ ఛైర్మన్ తెలిపారు. వెంకటపాలెంలోని శ్రీవారి ఆలయ ప్రాంగణంలో టీటీడీ ఛైర్మన్, ఈవో జె శ్యామల రావుతో ఏర్పాట్లపై మాట్లాడారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆకాంక్ష మేరకు శ్రీనివాస కళ్యాణం అనంతరం స్వామి వారి దివ్య ఆశీస్సులతో అమరావతి పునర్నిర్మాణానికి ఏర్పాట్లు జరుగుతున్నాయని అన్నారు టీటీడీ ఛైర్మన్ బీఆర్ నాయుడు.టీటీడీ ఛైర్మన్ అమరావతి రైతులతో, రైతు సంఘాల నాయకులతో సమావేశం నిర్వహించారు. అమరావతి పునర్నిర్మాణంలో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యులు కావాలన్నారు. శ్రీవారి కళ్యాణంలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారి అనుగ్రహాన్ని పొందాలని కోరారు. ఈ కార్య క్రమంలో ముఖ్యమంత్రి, మంత్రులు , ఎమ్మెల్యేలు , ఎమ్మెల్సీలు , ఎంపీలు ఇతర ప్రజా ప్రతినిధులు , రాజధాని రైతులు , వివిధ గ్రామాలు, ప్రాంతాల నుండి ప్రజలు పాల్గొంటారని తెలిపారు. మొదటి విడతగా రూ. 30 వేల కోట్లతో పనులు ప్రారంభించేందుకు టెండర్ల ప్రక్రియ పూర్తి చేశారన్నారు.. ఈ క్రమంలో శ్రీనివాస కళ్యాణం జరగనుండడం ఆనందంగా ఉందన్నారు.శ్రీనివాస కళ్యాణానికి విచ్చేసే భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా టీటీడీ జిల్లా యంత్రాంగంతో సమన్వయం చేసుకొని విస్తృత ఏర్పాట్లు చేపట్టినట్లు టీటీడీ ఈవో శ్యామలరావు తెలిపారు. 'శ్రీనివాస కళ్యాణాన్ని అత్యంత వైభవంగా నిర్వహించేందుకు తిరుమల నుండి అర్చక స్వాములు, వేద పండితులు, వారితోపాటు మంగళ ధ్వని, అన్నమాచార్య ప్రాజెక్ట్ కళాకారులు విచ్చేస్తున్నారు. కళ్యాణ వేదిక నిర్మాణంతో పాటు 27 వేల మంది భక్తులు కళ్యాణాన్ని తిలకించేందుకు వీలుగా సదుపాయాలు కల్పిస్తున్నాము. గుంటూరు, విజయవాడ తదితర ముఖ్యమైన ప్రాంతాలలో ఫ్లెక్సీ బోర్డులు, హోర్డింగులు ఏర్పాటు చేశాం. శ్రీ వెంకటేశ్వర స్వామివారి ఆలయంతో పాటు, కళ్యాణ వేదిక పరిసర ప్రాంతాలలో విద్యుత్ దీపాలంకరణలు ఏర్పాటు చేశాం. వేదిక చుట్టూ భక్తులు కళ్యాణాన్ని తిలకించేందుకు ఎల్ఈడి టీవీలు ఏర్పాటు చేశాం. ?నిరంతరాయంగా జనరేటర్స్ ద్వారా విద్యుత్ సరఫరాకు చర్యలు తీసుకున్నాం' అన్నారు.'టీటీడీ నిఘా మరియు భద్రతా విభాగం నుండి 160 మంది, గుంటూరు జిల్లా పోలీస్ యంత్రాంగం నుండి 600 మందితో పటిష్టమైన భద్రత ఏర్పాట్లను చేస్తున్నాం. పోలీస్ వారి సహకారంతో ఐదు డ్రోన్లు, 70 సీసీ కెమెరాలు భద్రత , పర్యవేక్షణ కొరకు ఏర్పాటు చేశామని.. ?ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ సెంటర్ ను ఏర్పాటు చేస్తున్నాం. ఆలయం వెనుక వివిఐపీల కొరకు 400 వాహనాలకు , ఆలయం కాంపౌండ్ వాల్ వెనుక 1000 వాహనాలకు పార్కింగ్ సౌకర్యం కల్పించాం. అదేవిధంగా సీడ్ యాక్సిస్ రోడ్డు దక్షిణం వైపు 1500 వాహనాలకు పార్కింగ్ స్థలం కేటాయించాం. శ్రీనివాస కళ్యాణంలో పాల్గొనే భక్తులందరికీ శ్రీవారి సేవకుల సహకారంతో మంచినీరు, మజ్జిగ, అన్నప్రసాదాలు, లడ్డూ ప్రసాదం అందించేందుకు ఏర్పాట్లు చేశాం' అని తెలిపారు ఈవో.ఎణ్రూా ప్రచార రథాల ద్వారా శ్రీవారి ఆలయం సమీపంలోని 27 గ్రామాలలో ఇంటింటికి కరపత్రాలు, వాల్ పోస్టర్స్ పంపించాం. ??శ్రీనివాస కళ్యాణాన్ని ఎస్వీబీసీ ప్రత్యక్ష ప్రసారం చేస్తుంది. మీడియా వారికి లైవ్ ఫ్రీక్వెన్సీ లోగో లేకుండా ఇస్తాం. టీటీడీ పిఆర్ విభాగం, జిల్లా ఐ అండ్ పిఆర్ విభాగం ద్వారా పత్రికా ప్రకటనలు, ఫోటోలు మీడియాకు పంపిస్తాం. ?శ్రీవారి ఆలయంతో పాటు కళ్యాణ వేదిక , పరిసరాలు మరియు పార్కింగ్ స్థలాలను అత్యంత పరిశుభ్రంగా ఉంచడానికి వందమంది పారిశుద్ధ్య కార్మికులను



ఏర్పాటు చేశాం. అదేవిధంగా భక్తుల సౌకర్యార్థం కళ్యాణ వేదిక పరిసరాలలో దాదాపు వంద మొబైల్ టాయిలెట్స్ ఏర్పాటు చేస్తున్నాం. ?ఆలయ పరిసరాలలో ప్రత్యేకంగా రెండు వైద్య శిబిరాలు ఏర్పాటు చేస్తున్నాం. ఈ వైద్య శిబిరాలలో తగినంత మంది డాక్టర్లు, పారా మెడికల్ సిబ్బందితోపాటు రెండు అంబులెన్స్ లు అందుబాటులో ఉంచుతున్నాం' అన్నారు.'వివిధ ప్రాంతాల నుండి వచ్చే భక్తులకు ఆూఖూ=ఐజ సహకారంతో 310 బస్సులతో రవాణా సౌకర్యం కల్పిస్తున్నాం. వివిధ రకాల సాంప్రదాయ పుష్పాలు, కట్ ఫ్లవర్స్ తో స్వామివారి ఆలయంతో పాటు కళ్యాణ వేదికను శోభాయమానంగా తీర్చిదిద్దుతాం.? హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఆధ్వర్యంలో సాయంత్రం 4 నుండి 5 గంటల వరకు చెన్నైకి చెందిన ప్రముఖ కళాకారిణి నిత్యశ్రీ మహాదేవన్ గారిచే శ్రీనివాస సంకీర్తనం ఏర్పాటు చేశాం. శనివారం సాయంత్రం 5 గంటల నుంచి 6:15 గంటల వరకు చెన్నైకి చెందిన ప్రియా సిస్టర్స్ బృందం అన్నమాచార్య సంకీర్తనలు, సాయంత్రం 6.20 గంటలకు ప్రముఖ భగవద్గీత ఉపన్యాసకులు శ్రీ గంగాధర శాస్త్రి గారిచే టిటిడి ధార్మిక, ఆధ్యాత్మిక ఉపన్యాసం, సాయంత్రం 6:30 నుండి 8:30 గంటల వరకు నిర్వహించే శ్రీనివాస కళ్యాణం వ్యాఖ్యాతగా సరస్వతీ పుత్రులు, సహస్ర అవధాని డాక్టర్ మేడసాని మోహన్ వ్యవహరిస్తారు' అని టీటీడీ ఈవో తెలిపారు.

# వేగంగా వచ్చి ఫెన్సింగ్‌ను ఢీకొట్టి.. బాలకృష్ణ ఇంటి ముందు కారు బీభత్సం



హైదరాబాద్: శుక్రవారం తెల్లవారుజామున జూబ్లీహిల్స్‌లో వేగంగా వచ్చిన ఓ కారు బీభత్సం సృష్టించింది. ఈ క్రమంలో టాలీవుడ్ సీనియర్ హీరో బాలకృష్ణ ఇంటి ముందు ఫుట్‌పాత్‌పైకి ఎక్కింది. దీంతో అక్కడున్న ఫెన్సింగ్ ధ్వంసమైంది. ఈ ఘటనతో స్థానికులు ఉలిక్కిపడ్డారు. ఈ ప్రమాదంలో కారు నడుపుతోన్న వ్యక్తికి ఎటువంటి గాయాలు కాలేదు. కాగా, నగరంలో మరో హిట్ అండ్ రన్ కేసు చోటుచేసుకుంది. తాగి కారు నడిపి ప్రమాదానికి కారణమైన వ్యక్తిని పోలీసులు అరెస్ట్ చేశారు. హిందూపురం టీడీపీ ఎమ్మెల్యే, టాలీవుడ్ నటుడు నందమూరి బాలకృష్ణ ఇంటి ముందు శుక్రవారం తెల్లవారుజామున ఓ కారు బీభత్సం సృష్టించింది. హైదరాబాద్‌లోని జూబ్లీహిల్స్ రోడ్డు నంబర్-1లో వేగంగా వచ్చిన ఓ కారు బాలయ్య ఇంటి ముందున్న ఫుట్‌పాత్‌పైకి దూసుకెళ్లింది. అనంతరం అక్కడ ఉన్న ఫెన్సింగ్‌ను ఢీకొట్టింది. కారు మాదాపూర్ నుంచి జూబ్లీహిల్స్ రోడ్డు నంబర్ 45 మీదుగా చెక్‌పోస్ట్ వైపు వెళ్తుండగా ఈ ఘటన చోటుచేసుకుంది. ఈ ప్రమాదంలో బాలకృష్ణ ఇంటి ముందున్న ఫెన్సింగ్‌తో పాటు కారు ముందు భాగం ధ్వంసమయ్యాయి. అయితే, డ్రైవర్ అతివేగంతో పాటు నిద్రమత్తే ప్రమాదానికి కారణమని స్థానికులు అంటున్నారు. ఈ ఘటన గురించి సమాచారం అందుకున్న పోలీసులు అక్కడకు చేరుకుని.. పరిస్థితిని తెలుసుకున్నారు. ప్రమాదంలో డ్రైవర్‌కు స్వల్ప గాయాలైనట్టు సమ్మాచారం. అయితే, ప్రమాదం గురించి పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

మరో హిట్ అండ్ రన్ కేసు

మరోవైపు, హైదరాబాద్‌లో ఇంకో హిట్ అండ్ రన్ కేసు వెలుగులోకి వచ్చింది. జగద్గిరిగుట్ట, షాపూర్‌లలో వరుస రోడ్డు ప్రమాదాలకు కారణమైన కారు.. జగద్గిరిగుట్ట ఔట్ పోస్ట్ వద్ద ప్రయాణికులను గుద్ది ఆపకుండా వెళ్లిపోయింది. ఇదే కారు షాపూర్2లో మరి కొందర్ని సైతం ఢీకొట్టింది. ఈ ఘటనల్లో పలువురు తీవ్రంగా గాయపడగా... వారిని చికిత్స కోసం ఆసుపత్రికి తరలించారు. ఆ కారును ఆపేందుకు స్థానికులు వెంబబడి రాళ్లు రువ్వారు. అయినా, కారును ఆపకుండా నిందితుడు ముందుకెళ్లారు. ఈ ఘటనపై వేగంగా స్పందించిన జీడీమెట్ల ట్రాఫిక్ పోలీసులు.. సిగ్నల్ నిలిపి వేసి ప్రమాదానికి కారణమైన కారును పట్టుకున్నారు.మద్యం మత్తులో కారు నడిపి ప్రమాదానికి కారణమైన డ్రైవర్‌ను స్థానికులుచితకబాదారు. కాగా, సురారం పోలీసులు హిట్ అండ్ రన్ కేసులో డ్రైవర్‌ను అదుపులోకి తీసుకున్నారు. అతడిపై కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించారు. మద్యం సేవించి వాహనాలు నడిపి, నిర్లక్ష్యంగా వ్యవహరించొద్దని పోలీసులు, అధికారులు చెబుతున్నా తలకెక్కించుకోవడం లేదు. తాజాగా, తాగి కారు నడిపి పలువుర్ని ఢీకొట్టాడు. మళ్లీ ఇలా జరిగితే కఠిన చర్యలు తప్పవని పోలీసులు వార్నింగ్ ఇచ్చారు.

# రైతు పొలాల్లోకి బ్యాంక్ అధికారులు.. ఏం చేశారో తెలుసా..?

అమరావతి : ఖమ్మం జిల్లా నేలకొండపల్లి మండలం లోని పలు గ్రామాల్లో పంట రుణాలు చెల్లించలేదని రైతుల పొలాల్లో బ్యాంక్ అధికారులు ఎర్ర జెండాలు పాతారు. ఖమ్మం డీసీసీబీ పరిధిలోని పలు బ్రాంచ్ ల ద్వారా రైతులు రుణాలు తీసుకున్నారు. నేలకొండపల్లి మండలంలోని వివిధ గ్రామాల్లోన్ని రైతులు కూడా ఉండగా రుణాలు చెల్లించలేదంటూ కోనాయిగూడెం, ఆరెగూడెం గ్రామాల్లోని పొలాల్లో బ్యాంకు అధికారులు ఎర్రజెండాలు పాతారు. నోటీసులు ఇచ్చినా స్పందించకపోవడం వల్లే జెండాలు పాతుతున్నట్లు అధికారులు చెబుతున్నారు. బ్యాంకు అధికారుల తీరుపై రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.ఖమ్మం జిల్లా నేలకొండపల్లి మండలంలోని పలు గ్రామాల్లో రైతులపై బ్యాంకు అధికారులు తీసుకున్న చర్యలు తీవ్ర ఆందోళనలకు కారణమయ్యాయి. రైతులు తీసుకున్న పంట రుణాలు తిరిగి చెల్లించలేదని, బ్యాంకు అధికారులు పొలాల్లో ఎర్ర జెండాలు పాతారు. ఈ రుణాలు ఖమ్మం డీసీసీబీ పరిధిలోని వివిధ బ్రాంచీల ద్వారా రైతులు పొందినట్లు తెలుస్తోంది. అయితే.. ఈ రుణాలు తిరిగి చెల్లించకపోవడంతో, బ్యాంకు అధికారులు వారిని హెచ్చరించే చర్యగా ఈ జెండాలను ఉపయోగిస్తున్నారు.అయితే నేలకొండపల్లి మండలంలోని చాలా గ్రామాల్లో రైతులు రుణాలు చెల్లించడం లేదు అయితే.. వీటిలో రెండు గ్రామాల్లో కోనాయిగూడెం, ఆరెగూడెం గ్రామాల్లోని పొలాల్లో బ్యాంకు అధికారులు



ఎర్రజెండాలు పాతారు. నోటీసులు జారీ చేసినా రైతుల నుంచి స్పందన రాకపోవడంతో.. ఈ ఎర్ర జెండాలు పాతామని అధికారులు తెలిపారు. ఇది గ్రామస్థులను తీవ్రంగా కలవరపెట్టింది. రైతులు, బ్యాంకు అధికారుల ఈ చర్యపై అసహనాన్ని వ్యక్తం చేస్తున్నారు.ప్రస్తుత పరిస్థితుల ప్రకారం.. రైతులు తమ పంట రుణాలు తిరిగి చెల్లించలేక పోతున్నారు. అయితే.. బ్యాంకు అధికారులు తమ చర్యలను సమర్థించడానికి ప్రయత్నిస్తున్నారు. వారు పేర్కొన్నట్లు.. రైతులు తమ పొలాలు తనఖా పెట్టి పంట రుణాలు తీసుకున్నారు. వాటిని తిరిగి చెల్లించలేకపోయారు. పొలాలు తనఖా పెట్టి రైతులు పంట రుణాలు తీసుకున్నారని, నేలకొండపల్లి డీసీసీబీ బ్రాంచ్ పరిధిలో దాదాపు 20 మంది రైతులు సుమారు 2 కోట్ల మేర బకాయి ఉన్నట్లు బ్యాంకు అధికారులు చెబుతున్నారు.ఈ మొత్తం 20 మంది రైతులపై తీసుకున్న చర్యలు గ్రామాల్లో తీవ్ర ఆందోళనలను కలిగిస్తున్నాయి. రైతుల కుటుంబాలు దీనిపై తీవ్రంగా ఆందోళన చెందుతున్నాయి. ఇంకా.. ఈ జెండాలు పాతడం వల్ల రైతుల కుటుంబాలపై ఆర్థిక నష్టాలు ఎదురవుతున్నాయి. దీనికి కారణమైన బ్యాంకు నిర్ణయం కూడా సామాన్య రైతులకు మరింత ఇబ్బందులను కలిగిస్తుంది. రైతులు తమ రుణాలను తిరిగి చెల్లించడానికి ప్రభుత్వ సహకారం కోరుతున్నారు. ఆర్థిక ఇబ్బందుల కారణంగా వారు పంటలపై పర్యవేక్షణ, సాగు పద్ధతులు కూడా ప్రభావితం అవుతున్నాయి. రైతుల అంగీకారంతో సంబంధిత రుణాల చెల్లింపులపై సంబంధిత అధికారులు ఒక తీర్మానాన్ని తీసుకోవాలని.. వారు ప్రభుత్వ బడ్జెట్ ద్వారా సహాయాన్ని అందించేందుకు అవకాశాలు గమనించాలని సిఫారసులు చేస్తున్నారు. ఇలాంటి చర్యలు రైతులకు అధికమైన కష్టాలను తీసుకొస్తున్నాయి. పంట రుణాలు చెల్లించడానికి రైతులకు ఇంకాస్త సమయం ఇవ్వాలని కోరు

# తండాల్లో హెూలీ వేడుకలు వెరీ స్పెషల్.. ఊరు ఊరంతా పెద్ద పండగే..! అదేంటంటే..



హైదరాబాద్: హెూలీ పండుగకు ఆ తండాకు ఓ ప్రత్యేకత ఉంది పుట్టిన బిడ్డకు నామకరణం చేయాలంటే హెూలీ పండుగ రావాల్సిందే ఘనంగా హెూలీ ఆడాల్సిందే ఆనందం, అప్యాయత, అనురాగం, అనుబంధం, అపూర్వం, ఆత్మీయత, అద్వితీయం, అందరి కలయిక.ఆకర్షితమైన అద్బుతమైన వేడుకలకు కేరాఫ్ హెూలీ. గ్రామ గ్రామాలకు నడుమ గడియ దూరంలో ఉండే గిరిజన కుటుంబాలను ఒకే గూటికి చేర్చి సంబరాలు చేసే పండుగ హెూలీ ఈ హెూలీ ని గిరిజనులు ఎంతో ఘనంగా జరుపుకుంటారు. చిన్న పిల్లల నుంచి పెద్దల వరకు ,యువకుల నుంచి వృద్దుల వరకు ఈ హెూలీ సంబరాల్లో పాల్గొని సందడి చేశారు. ఇలాంటి సంబరాలకు కేరప్ ఖమ్మం జిల్లా కూసుమంచి మండలంలోని లోక్యాతండా. ఇక్కడ హెలీ స్పెషల్ ఏంటో తెలిస్తే ఆశ్చర్యపోవాల్సిందే.. పూర్తి వివరాల్లోకి వెళితే..ఖమ్మం జిల్లా కూసుమంచి మండలం లోక్యాతండా లో గిరిజన సంస్కృతి కి అద్దం పట్టే విదంగా సంస్కృతి సంప్రదాయాలకు అనుగుణంగా ఈ హెూలీ సంబరాలు మూడు రోజుల పాటు ఘనంగా జరుపుకున్నారు. హెూలీ సంబరాలకు గిరిజనులు రూ. లక్షల్లో ఖర్చు చేస్తారు. మెదటి రోజు తెల్లవారుజామున మూడు గంటల నుంచే కాముని దహనం కార్యక్రమం ప్రారంభమవుతుంది. కుల పెద్దలైన గేడియగా పిలవబడే తండా పెద్దలు లాంచనంగా ప్రారంబిస్తారు. పుట్టిన బిడ్డలకు నామకరణం చేస్తారు. తండాలో హెులీ రోజు నుంచి పుట్టిన ప్రతి బిడ్డకు మళ్లీ హెులీ పండుగ రోజు మాత్రమే నామకరణం చేయడంఆనవాయితీ. అప్పటివరకు పుట్టిన బిడ్డలకు నామకరణం చేయరు. మూడో రోజు తండా వాసులు రంగోలి ఆడుతారు. కాముని దహనం చేసిన ప్రాతం నుంచి సేకరించిన బూడిదను తండా యువకులు శరీరం పై చల్లుకు ంటారు. ఆ తర్వాత రంగులు చల్లుకుంటు ఆడుకుంటారు.

# రైల్వేస్టేషన్ ప్లాట్‌ఫామ్ మీదే మహిళ ప్రసవం.. ఆర్పీఎఫ్ సిబ్బంది మానవత్వం



హైదరాబాద్: మొన్నటివరకు తెలంగాణలోని ఆర్టీసీ బస్సుల్లో గర్భిణీలు ప్రసవించిన ఘటనలు చూశాం. కాగా.. తాజాగా రైల్వే స్టేషన్‌లోనే గర్భిణీ ప్రసవించింది. ఈ ఘటన హైదరాబాద్‌లోని సికింద్రాబాద్ రైల్వే స్టేషన్‌లో జరిగింది. హైదరాబాద్‌లోని దుండిగల్‌లో ఉంటున్న ఒడిశాకు చెందిన దంపుతులు.. విశాఖపట్నం వెళ్లేందుకు రైల్వేస్టేషన్‌కు వెళ్లగా.. అదే సమయంలో మహిళకు పురిటి నొప్పులు వచ్చాయి. దీంతో.. అక్కడే ఉన్న సీఆర్పీఎఫ్ సిబ్బంది ఆమెకు పురుడుపోసి మానవత్వం చాటుకున్నారు.ఇన్ని రోజులు ఆర్టీసీ బస్సుల్లో, బస్టాండుల్లో మహాలక్ష్ములు పురుడుపోసుకున్న వార్తలే విన్నాం. కానీ.. ఇప్పుడు రైల్వే స్టేషన్‌లో కూడా మహాలక్ష్మి ప్రాణం పోసుకుంది. ఈ ఘటన హైదరాబాద్ సికింద్రాబాద్ రైల్వేస్టేషన్‌లో జరిగింది. రైల్వే స్టేషన్లో పురిటినొప్పులతో బాధ పడుతున్న ఓ గర్భిణికి ఆర్పీఎఫ్ సిబ్బంది సాయం చేసి పురుడు పోసి మానవత్వం చాటుకున్నారు. కాగా.. ఈ విషయం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. కాగా.. ఈ ఘటనలో తల్లీబిడ్డ ఇద్దరూ క్షేమంగా ఉన్నారు. త్వరతగతిన స్పందించి పురుడు పోసిన ఆర్పీఎఫ్ సిబ్బందికి ఆ దంపతులు ధన్యవాదాలు తెలిపారు.ఒడిషాకు చెందిన రాష్టానికి చెందిన మహెూజీ అనే మహిళ తన భర్తతో కలిసి దుండిగల్లో నివాసం ఉంటోంది. కాగా.. ఈ దంపతులు విశాఖపట్నం వెళ్లేందుకు తన భర్తతో కలిసి సికింద్రాబాద్ రైల్వే స్టేషన్కు చేరుకున్నారు. ఈ క్రమంలోనే ఆమెకు పురిటి నొప్పులు ఎక్కువ కావడంతో అక్కడే ఉన్న ఆర్పీఎఫ్ ఎస్సై మహేశ్.. వెంటనే అత్యవసర చికిత్స విభాగానికి సమాచారం అందించారు. ఘటనా స్థలికి హుటాహుటిన చేరుకున్న 108 సిబ్బంది.. పరిస్థితిని గమనించి గర్భిణీకి అక్కడే ప్రసవం చేశారు. ఆర్పీఎఫ్ మహిళా కానిస్టేబుళ్లు బెడ్ షీట్‌తో ఆమెకు రక్షణ కవచంలా నిలిచి సురక్షిత ప్రసవానికి సహకరించారు.ఈ ఘటనలో తల్లీబిడ్డా ఇద్దరూ క్షేమంగా ఉండడంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు. త్వరితగతిన స్పందించిన ఆర్పీఎఫ్ సిబ్బందికి ఆ దంపతులు ధన్యవాదాలు తెలిపారు. మహెూజీ దుండిగల్లో ఇటుక బట్టీల వద్ద పని చేస్తున్నట్లు తెలిసింది. ఈ విషయం ఆలస్యంగా వెలుగులోకి రాగా.. నెటిజన్లు ఆర్పీఎఫ్ సిబ్బందిపై ప్రశంసలు కురిపిస్తున్నారు.ఇటీవల.. తెలంగాణలో పలు సందర్భాల్లో ఆర్టీసీ బస్సుల్లో పలువురు గర్భిణీలు ప్రసవించారు. నెలలు నిండిన గర్భిణీలు ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణిస్తున్న సమయంలో ఉన్నట్టుండి పురిటి నొప్పులు వస్తే.. బస్సులోని తోటి ప్రయాణికులు, కండక్టర్లు మానవత్వంతో స్పందించి వారికి పురుడు పోసిన సందర్భాలు చాలానే ఉన్నాయి. ఈ అన్ని ఘటనల్లో తల్లీబిడ్డలు ఇద్దరూ సురక్షితంగా ఉండటం సంతోషకరమైన విషయం.

# రైల్వే ప్రయాణికులకు గుడ్‌న్యూస్ చెప్పిన దక్షిణ మధ్య రైల్వే.. అదేంటంటే..



హైదరాబాద్: దక్షిణ మధ్య రైల్వే పలు కీలక నిర్ణయాలు తీసుకుంటోంది. చర్లపల్లి స్టేషన్ ప్రారంభించిన దగ్గర నుంచి పలు రైళ్లను సికింద్రాబాద్ స్టేషన్ నుంచి అక్కడకు డైవర్ట్ చేశారు. చర్లపల్లి నుంచే ఆ రైళ్లు ప్రారంభం కానున్నాయి. అయితే మరో కీలక నిర్ణయం తీసుకుంది సౌత్ సెంట్రల్ రైల్వే. ప్రయోగాత్మకంగా ప్రవేశపెట్టిన కొన్ని రైళ్లకు మరొక ఆరునెలల పాటు స్టాప్‌లు కొనసాగించాలని రైల్వే అధికారులు నిర్ణయం తీసుకున్నారు. దీనిలో ఈ నెల 14 నుంచి అంటే నేటి నుంచే దశల వారీగా మొత్తం 32 రైళ్లకు వివిధ స్టేషన్లలో తాత్కాలిక హాల్ట్ లు ఇస్తూ దక్షిణ మధ్య రైల్వే ప్రకటన విడుదల చేసింది.దక్షిణ మధ్య రైల్వే పరిధిలో ప్రయోగాత్మకంగా ప్రవేశపెట్టిన కొన్ని రైళ్లకు మరొక ఆరునెలల పాటు స్టాప్‌లు కొనసాగించాలని రైల్వే అధికారులు నిర్ణయం తీసుకున్నారు. ప్రత్యేకంగా సికింద్రాబాద్-తిరుపతి మధ్య నడిచే వందేభారత్ ఎక్స్‌ప్రెస్‌కి మిర్యాలగూడలో.. రేపల్లె-సికింద్రాబాద్ మధ్య నడిచే ఎక్స్‌ప్రెస్‌కి సిరిపురంలో స్టాప్ ఉండబోతోంది. ఇంతకుముందు ప్రయోగం చేసిన మార్గాల్లో.. లింగంపల్లి-విశాఖపట్నం మధ్య నడిచే జన్మభూమి ఎక్స్‌ప్రెస్‌కి, విజయవాడ-సికింద్రాబాద్ మధ్య శాతవాహన ఎక్స్‌ప్రెస్‌కి, హైదరాబాద్ - కాగజ్‌నగర్ మధ్య నడిచే ఇంటర్‌సిటీ ఎక్స్‌ప్రెస్‌కి చర్లపల్లి స్టేషన్‌లో స్టాప్ ఇచ్చినట్టు రైల్వే ప్రకటించింది.

అలాగే.. నర్సాపూర్-నాగర్‌సోల్ ఎక్స్‌ప్రెస్‌కి మహబూబాబాద్‌లో, దానాపూర్-సికింద్రాబాద్ ఎక్స్‌ప్రెస్‌కి జమ్మికుంటలో స్టాప్ ఉండనున్నాయి. ప్రయోగాత్మకంగా ఈ స్టాప్‌లు అమల్లో ఉంటాయి.నేటి నుంచి దశల వారీగా మొత్తం 32 రైళ్లకు వివిధ స్టేషన్లలో తాత్కాలిక హాల్ట్ లు ఇస్తూ దక్షిణ మధ్య రైల్వే ప్రకటన విడుదల చేసింది. ఇందులో నాగర్ సోల్, సిర్పూర్ కాగజ్ నగర్, బీదర్, విజయవాడ, సికింద్రాబాద్, గుంటూరు, రేపల్లె, తిరుపతి, పూరి, తిరుపతి, బిలాస్ పూర్, హౌరా, పుదుచ్చేరి, యశ్వంత్ పూర్, బెంగళూరు, నాందేడ్, కాజీపేట, పూణే, నరసాపూర్ వంటి నగరాలు, పట్టణాల మధ్య ప్రయాణించే పలు రైళ్లు ఉన్నాయి.మరికొంత కాలం తర్వాత ప్రయాణికుల స్పందనను పరిశీలించి.. వాటిని శాశ్వతంగా కొనసాగించాలా లేదా అన్న నిర్ణయం తీసుకుంటామని సీపీఆర్ఓ శ్రీధర్ తెలిపారు. హెూలీ పండుగ నేపథ్యంలో.. పాట్నా-చర్లపల్లి మధ్య ప్రత్యేక రైళ్లను ప్రారంభించడం కూడా ప్రకటించారు. 17 మార్చి నుంచి మే 28 వరకు ప్రతి సోమ, బుధవారాల్లో మధ్యాహ్నం 3గంటలకు పాట్నా నుండి చర్లపల్లి మధ్య ప్రత్యేక రైలు నడపనున్నారు. 19 మార్చి నుంచి.. ప్రతి బుధవారం రాత్రి 10గంటలకు ప్రత్యేక రైలు, అలాగే 21 మార్చి నుంచి మే 30 వరకు ప్రతి శుక్రవారం రాత్రి 9గంటలకు మరో ప్రత్యేక రైలు నడపబడతాయని సీపీఆర్ఓ శ్రీధర్ తెలిపారు. వీటితో పాటు చర్లపల్లి నుంచే కొన్ని రైళ్లను ప్రారంభించిన విషయం తెలిసిందే. అవి ఇక్కడ నుంచే తన ప్రయాణాలను సాగిస్తాయి.

# వచ్చే నెల 15న ఏపీకి ప్రధాని మోదీ.. రాజధాని పునః ప్రారంభ పనులకు శ్రీకారం



అమరావతి : ఏప్రిల్ 15వ తేదీన ఆంధ్రప్రదేశ్‌లో భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పర్యటించనున్నారు. రాజధాని పునః ప్రారంభ పనులకు హాజరుకానున్నారు. ఏపీ రాజధానితో సహా రాష్ట్రంలో లక్ష కోట్ల రూపాయల వ్యయంతో నిర్మించిన వివిధ అభివృద్ధి పనులకు ప్రధాని చేతుల మీదుగా శ్రీకారం చుట్టేలా ప్లాన్ చేస్తోంది రాష్ట్ర ప్రభుత్వం. దీని ద్వారా మరొక్కసారి దేశం దృష్టిని ఆకర్షించే ప్రయత్నం చేస్తోంది. రాజధాని పనులు మూడేళ్లలో పూర్తి చేసేలా ప్రణాళికలు రచించింది.40 వేల కోట్ల రూపాయల పనులకు ఇప్పటికే టెండర్లు పిలిచింది ప్ర భ ు త్వ ం . ప్రజాధనంతో రాజ ధానిని నిర్మించడం లేదని రాష్ట్ర ప్రభుత్వం క్లారిటీ ఇచ్చింది. అమరావతి స్వయం పోషక ప్రాజెక్టు అని చెప్తోంది. 2015 అక్టోబర్ 21న అమరావతికి ప్రధాని మోదీ తొలిసారి శంకు స్థాపన చేశారు. ప్రభుత్వం మార డంతో పనులు నిలిచిపో యాయి. తాజాగా మరోసారి పున:ప్రారంభ పనులకు తేదీని ఖరారు చేసింది చంద్రబాబు ప్రభుత్వం.ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర రాజధాని అమరావతి పునఃప్రారంభానికి సిద్దం అవుతోంది. ప్రధాని నరేంద్ర మోదీ ఏప్రిల్ 15న అమరావతి పర్యటనలో పాల్గొని, రాజధాని నిర్మాణ పనులకు శంకుస్థాపన చేయనున్నారు. ఈ పునఃప్రారంభం ద్వారా రాష్ట్రంలో లక్ష కోట్ల రూపాయల విలువైన అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. రాజధాని నిర్మాణానికి సంబంధించి, సీఆర్‌డీఏ (క్యాపిటల్ రీజియన్ డెవలప్‌మెంట్ అథారిటీ) ఇప్పటికే సమగ్ర ప్రణాళికను రూపొందించింది. మొత్తం రూ.62,000 కోట్ల అంచనా వ్యయంతో అమరావతిని ప్రపంచ స్థాయి నగరంగా తీర్చిదిద్దాలని లక్ష్యంగా పెట్టుకుంది. ఈ నిర్మాణ పనులను మూడేళ్లలో పూర్తి చేయాలని ప్రభుత్వం సంకల్పించింది.ప్రధాని మోదీ పర్యటన సందర్భంగా అమరావతి నిర్మాణ పనులకు శంకుస్థాపన చేయడమే కాకుండా, రాష్ట్రవ్యాప్తంగా మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలకు కూడా ఆయన చేతుల మీదుగా ప్రారంభం చేయాలని ప్రభుత్వం యోచిస్తోంది. ఈ కార్యక్రమాల ద్వారా ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రం దేశవ్యాప్తంగా మరింత గుర్తింపు పొందాలని ప్రభుత్వం ఆశిస్తోంది. ప్రధాని పర్యటనను విజయవంతం చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం, ముఖ్యంగా మంత్రి పి. నారాయణ, అధికారులతో సమీక్ష సమావేశాలు నిర్వహించి, ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్నారు. ఈ పర్యటన ద్వారా అమరావతి నిర్మాణ పనులు వేగవంతం అవుతాయని, రాష్ట్ర అభివృద్ధికి ఇది కీలకమైన అడుగు అని ప్రభుత్వం భావిస్తోంది.మొత్తం మీద, ఈ పునఃప్రారంభం ద్వారా అమరావతి రాజధాని నిర్మాణం నూతనోత్సాహంతో ముందుకు సాగుతుందని, రాష్ట్ర ప్రజలకు ఇది ఆశాజనకమైన పరిణామం అని చెప్పవచ్చు..

# ఆయనను తలుచుకోనిది ఏ పని మొదలు పెట్టని చంద్రబాబు.. మరోసారి అదే సెంటిమెంట్!



అమరావతి : ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు.. ఎక్కడికి వెళ్లినా వెంకటేశ్వర స్వామి ఫొటోలు, ప్రసాదాన్ని వెంట తీసుకెళ్తుంటారు. పెట్టుబడుల కోసం విదేశాలకు వెళ్లినా.. ఢిల్లీ పెద్దలతో సమావేశాలైనా తోడుగా శ్రీవారి ప్రతిమలు, ప్రసాదాలు ఉండాల్సిందే..! ఎందుకంటే.. శ్రీవారి ఆశీస్సులతో ఏ పని తలపెట్టినా సక్సెస్ అవుతుందని సీఎం చంద్రబాబు బలంగా నమ్ముతుంటారు. అందుకే.. ఏదైనా పనులు ప్రారంభించే ముందు శ్రీవారిని దర్శించుకోవడమో.. ప్రత్యేక కార్యక్రమాలతో ఆయనను తలచుకోవడమో చేస్తుంటారు. ఇప్పుడు ఈ సెంటిమెంట్ మరోసారి రిపీట్ అవుతోంది.రెండవసారి ముఖ్యమంత్రి అయిన తర్వాత ఏపీ రాజధాని అమరావతిపై చంద్రబాబు మళ్లీ స్పెషల్ ఫోకస్ పెట్టారు. అధికారంలోకి రాగానే అమరావతి రూపు రేఖలు మార్చేందుకు శ్రీకారం చుట్టారు. దానిలో భాగంగా.. అమరావతిలోని ముళ్ల కంపలు, చెట్లు, చెదారాన్ని తొలగించే పనులకు ఆదేశాలు ఇచ్చారు. ఆయా పనులు పూర్తవడంతో.. అమరావతి మళ్లీ ఊపిరి పోసుకుంటోంది. అభివృద్ధి దిశగా అడుగులు వేస్తోంది. నవ్యాంధ్ర ఏర్పాటు తర్వాత ఫస్ట్ టర్మ్ సీఎం అయిన సమయంలో రాజధాని ఏర్పాటుకు శ్రమించిన చంద్రబాబు.. ఇప్పుడు మరోసారి పునరుజ్జీవం చేస్తున్నారు. ఈ క్రమంలోనే.. అమరావతిలో పనుల పునఃప్రారంభానికి సిద్ధమవుతున్నారు.అయితే.. ఆయా కార్యక్రమాలకు ముందే కలియుగ ప్రత్యక్ష దైవం శ్రీ వెంకటేశ్వరస్వామి సెంటిమెంట్‌ను ఫాలో అవుతున్నారు సీఎం చంద్రబాబు. అమరావతిలో శ్రీవారికి ప్రత్యేక పూజలు నిర్వహించబోతున్నారు. రేపు టీటీడీ ఆధ్వర్యంలో రాజధాని వేదికగా శ్రీనివాస కల్యాణం జరగబోతోంది. ఈ కార్యక్రమానికి ఏపీ ప్రభుత్వం పెద్దయెత్తున ఏర్పాట్లు చేస్తోంది. రాజధానిలోని ప్రతి ఇంటికి ఆహ్వాన పత్రిక అందించడంతోపాటు.. అమరావతి రైతులం దరూ శ్రీవారి కల్యాణ మహెూత్సవానికి హాజరుకావాలని టీటీడీ ఆధ్వర్యంలో ఆహ్వానించారు. శ్రీనివాసుని కల్యాణం తర్వాత ఏప్రిల్‌లో అమరావతి పనుల పునః ప్రారంభిం చనున్నట్లు ప్రభుత్వ వర్గాలు ప్రకటించాయి.వాస్తవానికి.. ఏ పని చేసినా శ్రీవారి నామస్మరణ తర్వాతే అని గతంలోనే సీఎం చంద్రబాబు పలుమార్లు కామెంట్స్ చేశారు. దానిలో భాగంగానే.. గత అసెంబ్లీ ఎన్నికల్లో గెలగానే ముందుగా తిరుమల శ్రీవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేసి.. మొక్కులు చెల్లించుకున్నారు. ఆ తర్వాత.. పాలనా పరమైన ప్రక్షాళన కూడా తిరుమల నుంచే ప్రారంభించారు. ఇప్పుడు కూడా అమరావతిలో పనుల పునఃప్రార ంభానికి శ్రీవారి సెంటిమెంట్‌ను అనుసరిస్తున్నారు. అమరావతిలో శ్రీవారి కల్యాణాన్ని అత్యంత వైభవంగా నిర్వహించేందుకు భారీగా ఏర్పాట్లు చేయిస్తున్నారు. శ్రీవారి కల్యాణోత్సవం తర్వాత ఏప్రిల్ రెండో వారంలో అమరావతికి మోదీ రాబోతున్నారు. రాజధాని అభివృద్ధి పనులను పునఃప్రారంభించనున్నారు. మొత్తంగా శ్రీవారి నామస్మరణ తర్వాత ఏ పని చేసినా సక్సెస్ అవుతుందని భావించే సీఎం చంద్రబాబు.. ఇప్పుడు మరోసారి వెంకన్న సెంటిమెంట్‌ను ఫాలో అవుతున్నారనేది స్పష్టమవుతోంది.

# India Sets Stringent Regulations for Starlink's Satellite Internet Launch




India is on the brink of welcoming satellite internet services, thanks to agreements between its leading telecom giants and SpaceX, the venture owned by Elon Musk. This partnership may soon make Starlink's high-speed internet accessible to the Indian populace. Nonetheless, the venture's introduction comes with its set of hurdles, primarily from the central government's side, demanding stringent regulations for operation within the nation. Among these demands, a pivotal requirement stands out: the establishment of a control center within India's borders. This condition aims to empower the nation to autonomously manage communications, especially in regions deemed sensitive or problematic, ensuring rapid response to any potential threats to peace and security.The central government's insistence on a local control center underscores its commitment to national security and sovereignty. According to sources, this move is designed to avoid dependency on external decision-making, particularly in situations where the country's peace and security are concerned. "We need to be able to make decisions in our own country without having to knock on the doors of the Starlink headquarters in the US when peace and security are at stake," government sources emphasized. This stipulation reflects a broader strategy to maintain control over telecommunications, especially in scenarios that could affect the nation's stability.Further complicating Starlink's entry into the Indian market are the government's requirements regarding emergency protocols. Specifically, the government mandates that official agencies must have the capability to temporarily assume control of the telecom services in cases of emergencies, such as during natural disasters or public safety incidents, to facilitate critical communications. This clause, however, is not unique to Starlink, as existing telecom providers like Jio, Airtel, and Vodafone Idea already comply with similar regulations. Starlink's response to these prerequisites has been reportedly positive, with the company poised to articulate its stance shortly.Starlink's eagerness to penetrate the Indian market is evident through its application for permission to offer satellite internet services, pending approval from the Ministry of Home Affairs. The anticipation is further heightened by the fact that Bharti Airtel and Jio, two of India's telecom behemoths, have already secured agreements to extend these futuristic services to their clientele. This development marks a significant milestone in India's telecom landscape, potentially transforming how internet services are delivered across the vast and diverse terrain of the country.In conclusion, while the prospect of satellite internet in India signals a leap towards technological advancement, it also poses challenges in terms of regulatory compliance and national security considerations. The government's conditions for Starlink's operation within India, including the establishment of a local control center and emergency protocol compliance, highlight the balance between embracing innovation and safeguarding national interests. As the situation evolves, the outcomes of these discussions will undoubtedly influence the future of internet connectivity in India, offering a model of how emerging technologies can be integrated within existing frameworks of governance and security.

# Trump Discusses Positive Rapport with Kim Jong Un Amid Nuclear Concerns



Donald Trump, the President of the United States, recently expressed that his rapport with Kim Jong Un, the North Korean leader, remains positive. Speaking during a session with Jens Stoltenberg, the NATO Secretary General, Trump addressed queries about rekindling ties with North Korea. His remarks underscored the ongoing dialogue between the two nations, despite previous setbacks in negotiations concerning nuclear disarmament.In his conversation, Trump highlighted the significance of nuclear power, mentioning not only North Korea but also other nations like Russia, China, India, and Pakistan. He emphasized the need for a reduction in nuclear armaments, suggesting that achieving such a goal would be monumental. Trump's comments reflect his view that the issue isn't just the quantity of nuclear weapons but also their distribution among countries.Trump's tenure as president saw a somewhat softer stance towards North Korea compared to his predecessors. A notable moment was his meeting with Kim in Vietnam in 2019, an attempt to negotiate denuclearization, which unfortunately did not yield the desired results. Following the advent of the Biden administration, the dynamics between the United States and North Korea have seen increased strain, with Kim adopting a firmer position against engaging in talks.The situation on the Korean peninsula remains fraught with tension, exacerbated by military drills conducted by the United States and South Korea, which North Korea perceives as hostile. The deployment of a U.S. aircraft carrier to South Korea's Busan port further escalated tensions, leading to stern warnings from Kim Yo Jong, Kim Jong Un's sister, against what she termed provocative actions by the United States.Trump's remarks about his relationship with Kim Jong Un and the broader context of nuclear diplomacy highlight the complex interplay of international relations and security concerns. As these discussions continue, the global community watches closely, hoping for progress towards peace and stability in the region.

# Chaos on Mumbai Local Train as Alcohol Bottle Hurled into Ladies' Compartment



A shocking incident on a Mumbai local train left passengers in distress when an alcohol bottle was hurled into the ladies' compartment, causing chaos and fear. The event took place on the 8:30 PM service to Titwala, just as the train was moving past Masjid station on its way to Sandhurst Road. Witnesses say the bottle came from a train going in the opposite direction, smashing against the compartment's fan before breaking into pieces.The impact of the broken bottle resulted in a fragment hitting Amina Khan, an 18-year-old passenger, who was fortunately not seriously injured. The incident sent ripples of panic through the compartment, highlighting ongoing concerns about the safety of women on public transportation. Despite the presence of female police constables in the compartment, when 29-year-old Pranavi Billa brought the broken bottle to their attention, her concerns were reportedly dismissed. Billa voiced her frustration, saying, "I tried to ask the police to take some action, but they did not respond at all."Given the severity of the situation and the apparent indifference of the onboard police officers, passengers are now vehemently advocating for enhanced security protocols on local trains. The need for immediate and effective measures to deter such reckless actions has become more apparent, underscoring the importance of ensuring a safe commuting environment for everyone. This call to action aims to prevent future incidents and restore confidence among commuters, particularly women, who often feel vulnerable while traveling.The incident underscores a significant concern regarding the safety of women in public transport domains. Despite the presence of law enforcement, the lack of action in response to such a dangerous situation has only amplified the fear and vulnerability that many commuters, especially women, experience daily. The demand for stricter security measures and prompt responses to such incidents is a direct response to the need for a safer travel environment for all passengers.The mishap has sparked a widespread discussion on social media and among the public about the vital need for improved safety measures on public transport. The video capturing the moment the bottle was thrown has been widely circulated, drawing attention to the grave risks faced by commuters. The community's reaction has been one of outrage and a strong desire for changes to be implemented to safeguard the well-being of passengers.In response to the alarming event and the subsequent outcry from the public, there is a pressing call for action. Commuters and concerned citizens alike are urging for the implementation of more rigorous security measures and the enforcement of stricter penalties for such reckless behavior. The ultimate goal is to ensure that the Mumbai local train network, a lifeline for thousands daily, remains a safe means of transportation for everyone.

# American Airlines Flight Evacuated After Engine Fire at Denver Airport




..../A dramatic scene unfolded at Denver International Airport when a plane, engulfed in flames after landing, became the focus of an emergency response. The alertness of the airport staff allowed for the swift evacuation of passengers through emergency exits. Onlookers captured images of passengers being assisted while on the plane's wing, spreading quickly across social media platforms. Thankfully, the quick actions ensured that no injuries were reported from the harrowing incident.The fire incident involved an American Airlines flight that was initially bound for Dallas Fort Worth from Colorado Springs Airport. Encountering technical difficulties, specifically engine vibrations, the decision was made to divert the aircraft to Denver. It was upon landing in the taxiing area that the engine caught fire, rapidly engulfing the aircraft in flames. The presence of mind of the crew and airport staff facilitated the evacuation of all 172 passengers and six crew members on board, preventing any injuries.Following the incident, which took place on a Thursday evening around 5:15 pm (USA time), authorities launched a comprehensive investigation. The focus is on understanding the technical malfunction that led to the engine's vibrations and subsequent fire. Firefighting teams were deployed, working tirelessly for several hours to extinguish the blaze that had taken hold of the plane. The investigation aims to uncover the specifics of the incident to prevent future occurrences.As the situation is thoroughly examined, the fortunate outcome of no injuries highlights the importance of emergency preparedness and response in averting potential disasters. The event at Denver International Airport serves as a stark reminder of the unpredictable nature of air travel and the critical role that trained staff play in ensuring passenger safety.

# Smooth MLC Nominations in Andhra Pradesh with Nagababu's Cabinet Berth Expected

In Andhra Pradesh, the nomination of MLCs under the MLA quota has been executed with ease, owing to the NDA alliance's significant majority in the assembly. This year, five individuals have been selected for the roles, all from the ruling NDA government, marking the process as unanimous. Among those named are Janasena's Nagababu, BJP's Somu Veerraju, and TDP's Beeda Ravi Chandra, Kavali Greeshma, and B Tirumala Naidu. One notable outcome of this election is Nagababu's anticipated inclusion in the Andhra Pradesh cabinet, a move that has already been hinted at by the government and is expected to materialize in the upcoming cabinet expansion.The election and nomination process for the MLC positions in Andhra Pradesh have unfolded without significant issues, demonstrating the unity and lack of discord within the NDA alliance. This peaceful execution contrasts with the potential for disputes that can arise in political processes, especially those involving multiple parties. The smooth proceedings underscore the alliance's consolidated position and its ability to carry out governance decisions efficiently.Nagababu's forthcoming cabinet position is particularly significant, as it not only highlights his individual political journey but also represents the collaborative spirit within the NDA. This development is eagerly awaited and is seen as a testament to the alliance's cohesive strategy and governance approach. The anticipation surrounding Nagababu's cabinet berth reflects the broader political landscape in Andhra Pradesh, where strategic nominations and alliances shape the state's governance and policy directions

# After Rohit Sharma, The Target Is Madhuri Dixit

Recently, Congress MP Sharma Mohammad created a huge controversy by commenting about the fitness of Rohit Sharma, who is the captain of Indian men's cricket team. There was a round of negativity on her for complaining about the fitness of the captain and the fact that Rohit won the cup for India aggravated the same.Now it is the turn of Bollywood actress Madhuri Dixit to face targeted criticism as a Congress MLA from Rajasthan has commented on this regard.Recently, Congress leader Tikaram Jully referred to veteran Bollywood actress Madhuri Dixit as a "second-grade actor" whose "prime has gone." He made these remarks during a Rajasthan Assembly session while criticizing the state government's expenditure of over ?100 crore on the International Indian Film Academy (IIFA) Awards held in Jaipur.Jully questioned the benefits of the event for the state, suggesting that it lacked the presence of major Bollywood stars and primarily promoted IIFA rather than Rajasthan. These comments have sparked controversy and criticism. Deputy Chief Minister Diya Kumari condemned Jully's remarks, stating that such disrespect towards a celebrated actress like Madhuri Dixit is unacceptable. BJP MLA Balmukund Acharya defended the IIFA event, highlighting ..its global significance and potential benefits for Rajasthan's tourism and



cultural promotion.The Congress party has distanced itself from Jully's statements, emphasizing that his views do not reflect the party's official stance.The unnecessary targeting of popular Indian celebrities is only going to be detrimental for Congress, but they appear to be making the same mistake again and again.

# IPL 2025: A New Era of Leadership and Excitement



With the Indian Premier League (IPL) about to kick off in just a week, excitement is at an all-time high. This year, the league will see leadership from the captains of 10 dynamic teams. Leading the charge for these squads are Axar for Delhi Capitals (DC), Cummins for Sunrisers Hyderabad (SRH), Shreyas for Punjab Kings (PBKS), Hardik for Mumbai Indians (MI), Pant for Lucknow Super Giants (LSG), Gill for Gujarat Titans (GT), Samson for Rajasthan Royals (RR), Patidar for Royal Challengers Bang alore (RCB), Ruturaj for Chennai Super Kings (CSK), and Rahane for Kolkata Knight Riders (KKR).A significant shakeup has occurred in the leadership of several teams with new captains at the helm for Kolkata, Bangalore, Lucknow, Punjab, and Delhi, marking a notable shift in strategy and possibly, team dynamics. This major overhaul in captaincy across five teams is a direct result of the mega auction, showcasing the ever-evolving nature of the IPL. Among these changes, SRH stands out by appointing a foreign player, Cummins, as captain, setting them apart from the other nine teams who have chosen domestic players to lead.As we edge closer to the IPL's start on March 22, with RCB set to face KKR in the opening match, it's clear that this season will bring its own set of challenges and triumphs. The introduction of new captains in nearly half of the participating teams adds an extra layer of intrigue and speculation on the impact these changes will have on the competition's outcome. This year's IPL is not just a test of team strength but also of leadership mettle, making the countdown to the opening game even more exhilarating.

# Lokesh and Brahmani Strengthen Bond with Mangalagiri through Cultural Engagement

The involvement of Nara Lokesh and his wife, Brahmani, in the local traditions and festivities of Mangalagiri has significantly strengthened their connection with the area's residents. Their active participation in the Kalyana Mahotsavam at the renowned Lakshmi Narasimha Swamy Temple is a testament to this growing bond. This event, a critical part of Mangalagiri's cultural and spiritual identity, saw the couple engaging deeply with the community, marking a noteworthy moment.Last evening, the couple's presence at this event underscored their commitment to the region's cultural heritage. Lokesh, serving as the local MLA, alongside Brahmani, not only participated but also immersed themselves in the traditions by offering silk clothes to the deity and seeking blessings from Vedic scholars. This gesture reflects their respect and devotion towards the spiritual practices of Mangalagiri.



Brahmani's tweet captured the essence of their experience, stating, "Participating in the Swami's Kalyana Mahotsav, which was held at 12.00 pm as part of the annual Brahmotsavam of Mangalagiri Sri Lakshmi Narasimha Swamy, gave me great peace and joy. My husband and I offered silk clothes to the Swami and sought his blessings. We bowed to the Vedic scholars and received their blessings." This public acknowledgment of their participation has resonated well with the people, as evidenced by the widespread sharing of their pictures from the ceremony.Furthermore, Lokesh's gesture of buying a saree for Brahmani in Mangalagiri just before the event has captured the hearts of many. This act, coupled with their overall engagement in the Kalyana Mahotsavam, is being celebrated across various social media platforms.Their active involvement in the community through participation in local events plays a crucial role in reinforcing the trust and affection between the Lokesh family and the people of Mangalagiri. It is clear that Lokesh is dedicated to not just political engagement but also to being a part of the cultural and spiritual fabric of the constituency he represents.










## కొత్త కెప్టెన్‌తో డేంజర్‌గా మారిన ఢిల్లీ క్యాపిటల్స్.. తుది జట్టు అంచనా ఇదే!



ఐపీఎల్ చరిత్రలో ఒక్కసారి కూడా ట్రోఫీని ముద్దాడని జట్లలో ఢిల్లీ క్యాపిటల్స్ ఒకటి. జట్టులో స్టార్ ప్లేయర్స్ ఉన్నా, మంచి నాణ్యమైన కోచింగ్ బృందం ఉన్నా.. ఢిల్లీకి అదృష్టం మాత్రం కలిసి రావట్లేదు. కేవలం ఒక్కసారి మాత్రమే ఫైనల్ కు వెళ్లింది. కనీసం ఈ సారైనా కొత్త కెప్టెన్ అక్షర్ పటేల్ సారథ్యంలో బరిలోకి దిగి ట్రోఫీని ముద్దాడాలని ఆశిస్తోంది. మరి కొత్త సారథి అక్షర్ పటేల్ ఏమైనా ఢిల్లీ తలరాత మారుస్తాడేమో చూడాలి. ఈ నేపథ్యంలో ఢిల్లీ క్యాపిటల్స్ బలాబలాలపై ఓ లుక్కేద్దాం..

**ఢిల్లీ జర్నీ సాగిందిలా..** :ఐపీఎల్ తొలి రెండు సీజన్లలో ఢిల్లీ క్యాపిటల్స్ బానే రాణించింది. 2008, 2009లో సెమీస్ చేరింది. ఆ తర్వాతే చేతులెత్తేసింది. 2019 తర్వాత ఆట మార్చుకుంది. ఆ ఏడాది ప్లేఆఫ్స్ కు వెళ్లింది. 2020లో తొలిసారి ఫైనల్ చేరింది. 2021లోనూ గట్టిగానే పోరాడిన ఫలితం దక్కలేదు. మళ్లీ గత మూడేళ్లుగా లీగ్ దశ నుంచి ఇంటి ముఖం పడుతోంది.

**ఢిల్లీ క్యాపిటల్స్ బలాలు..**

ఢిల్లీ క్యాపిటల్స్ జట్టు సీనియర్లు, జూనియర్లతో బ్యాలెన్డ్ గా ఉంది. డుప్లెసిస్, కేఎల్ రాహుల్ చేరికతో జట్టు బలంగా ఉంది. అక్షర్ పటేల్ కూడా పెద్ద బలం.ఆల్‌రౌండ్ నైపుణ్యం ఉన్న ప్లేయర్లు జట్టులో ఉన్నారు. యంగ్ బ్యాటర్స్ ఫ్రేజర్ మెక్‌గుర్క్, స్టబ్స్ బ్యాటింగ్ డెప్త్ గా ఉంది.వరుస సెంచరీలో సూపర్ ఫామ్ లో ఉన్న కరుణ్ నాయర్ ఉన్నాడు.గాయం నుంచి కోలుకున్న మిచెల్ స్టార్క్ తో పాటు చమీర, ముకేశ్‌కుమార్, నటరాజన్, కుల్‌దీప్ యాదవ్‌తో బౌలింగ్ బలంగా ఉంది.

**బలహీనతలు..**

ఢిల్లీకి ఓ స్థిరమైన నాయకుడు లేడు. ఇప్పుడు కొత్త కెప్టెన్ గా ఎంపికైన అక్షర్ పటేల్.. ఆటగాడిగా మంచి ఫామ్ లో ఉన్నాడు. మరి అతడు కెప్టెన్ గా బౌలర్ గా, బ్యాటర్ గా ఎలా రాణిస్తాడో..ఒక ఫినిషర్ కూడా జట్టు లేడు. జట్టుకు ఇది పెద్ద లోపం. కొత్తగా జట్టులోకి వచ్చిన సమీర్ రిజ్వి ఆ పాత్రను ఎలా పోషిస్తాడో.. లేదంటే గత సీజన్ లో పంజాబ్ తరఫున రాణించిన అశుతోష్ శర్మ ఈసారి ఢిల్లీ జట్టులో ఎలా ఆడతాడో...రూ.6.25 కోట్లతో కొనుగోలు చేసిన ఇంగ్లాండ్ స్టార్ హ్యారీ బ్రూక్.. ఈ సీజన్ నుంచి తప్పుకోవడం పెద్ద దెబ్బే.

**టీమ్ కాంబినేషన్**

ప్రారంభ మ్యాచులకు కేఎల్ రాహుల్ అందుబాటులో ఉండడని సమాచారం. తొలి మ్యాచ్ లో ఢిల్లీ.. మార్చి 24న లఖ్ నవూతో తలపడనుంది. హ్యారీ బ్రూక్, రాహుల్ లేకపోవడంతో ఫాప్ డుప్లెసిస్ ఓపెనింగ్ బాధ్యతలు చూసుకుంటాడు. జేక్ ఫ్రేజర్ తో కలిసి అతడు ఓపెనింగ్ చేస్తాడు. లేదంటే కేఎల్ రాహుల్ - జేక్ ఫ్రేజర్ ఓపెనింగ్ చేసేవారు. ఫాప్ డుప్లెసిస్ మూడో స్థానంలో వచ్చేవాడు. మిడిలార్డర్ లో అభిషేక్ పోరెల్, ట్రిస్టన్ స్టబ్స్, అక్షర్ పటేల్, సమీర్ రిజ్వీ, అశుతోష్ శర్మ ఉంటారు. కుల్దీప్ యాదవ్, అక్షర్ పటేల్ స్పిన్ బాధ్యతలను పంచుకుంటారు. మిచెల్ స్టార్క్ పేస్ ను లీడ్ చేస్తాడు. ముకేశ్ కుమార్, మోహిత్ శర్మ కూడా పేస్ ను చూసుకుంటారు.

**ఢిల్లీ క్యాపిటల్స్ తుది జట్టు అంచనా ఇదే**

జేక్ ఫ్రేజర్, కేఎల్ రాహుల్, ఫాప్ డుప్లెసిస్, అభిషేక్ పోరెల్ (వికెట్ కీపర్), అక్సర్ పటేల్ (కెప్టెన్), ట్రిస్టన్ స్టబ్స్, మిచెల్ స్టార్క్, కుల్దీప్ యాదవ్, ముకేశ్ కుమార్, మోహిత్ శర్మ, టి నటరాజన్.

## అత్యంత భయంకరంగా సీఎస్కే జట్టు - తుది జట్టు అంచనా ఇదే!

ఐదుసార్లు ఛాంపియన్, మూడు సార్లు తప్ప ప్రతీసారీ ఫేఆఫ్స్, జట్టులో ధోని లాంటి మేటి ప్లేయర్.. ఇది చాలు చెప్పడానికి ఇండియన్ ప్రిమియర్ లీగ్ (ఐపీఎల్)లో చెన్నై సూపర్ కింగ్స్ జట్టు ఎలాంటిదో. ఐపీఎల్‌లో అత్యంత నిలకడైన జట్టుగా రాణిస్తోన్నసీఎస్కే. ఏకంగా పది సార్లు ఫైనల్ చేరి ఐదు టైటిళ్లు సాధించింది. ఇప్పుడు మరోసారి ట్రోఫీ లక్ష్యంగా బరిలోకి దిగుతోంది.కానీ గతేడాది పేలవ ప్రదర్శనతో నిరాశపరిచింది. కనీసం ప్లే ఆఫ్స్ కు కూడా చేరకుండా ఐదో స్థానంతో సరిపెట్టుకుంది. దీంతో ఈ సారి ఎలాగైనా ట్రోఫీని ముద్దాడాలని పట్టుదలతో ఉంది. అనుకున్నట్టే ఈసారి విజేతగా నిలిస్తే చెన్నై జట్టు.. ముంబయి ఇండియన్స్‌ను అధిగమించి ఐపీఎల్ చరిత్రలో అత్యంత విజయవంతమైన ఫ్రాంచైజీగా నిలుస్తుంది.

**చెన్నై బలాలు..**

ధోనీ, రుతురాజ్ గైక్వాడ్, డెవాన్ కాన్వే, రచిన్ రవీంద్ర, రవీంద్ర జడేజాలతో బలమైన కోర్ టీమ్.అశ్విన్, జడేజా, అఫ్ఘాన్ స్పిన్ సెన్సేషన్ నూర్ అహ్మద్ తో పటిష్టంగా స్పిన్ విభాగంటాప్ ఆర్డర్ లో కాన్వే, గైక్వాడ్ స్ట్రాంగ్ పార్ట్నర్ షిప్. పవర్ ప్లేలో వీరిద్దరు నిలకడగా రాణిస్తూ మంచి ప్రభావం చూపించగలరు.మూడు నాలుగు స్థానాల్లో న్యూజిలాండ్ సెన్సేషన్ రచిన్ రవీంద్ర, రాహుల్ త్రిపాఠి బలంగా రాణించగలరు.దుబె,జడేజా, సామ్ కరణ్, విజయ్ శంకర్, అశ్విన్ బలమైన ఆల్ రౌండర్లు.డెత్ ఓవర్ బౌలింగ్ నూర్ అహ్మద్, మతీశా పతిరణ, ఖలీల్ అహ్మద్

## కెతిక అనుకున్న రీచ్ వచ్చినట్టేనా..?



రొమాంటిక్ సినిమాతో తెలుగు తెరకు పరిచయమైన కెతిక శర్మ ఆ సినిమాలో తన గ్లామర్ లుక్స్ తో ఆకట్టుకున్నా సినిమా సక్సెస్ అవ్వకపోవడంతో పెద్దగా పట్టించుకోలేదు. ఇక ఆ తర్వాత నాగ శౌర్యతో లక్ష్య చేయడంతో అది వర్క్ కాలేదు. వైష్ణవ్ తేజ్ తో రంగ రంగ వైభవంగా సినిమా చేసినా అది కూడా తుస్సుమనిపించింది. ఇక రెండేళ్ల క్రితం రిలీజైన బ్రో సినిమాతో జస్ట్ ఓకే అనిపించింది అమ్మడు. ఆ తర్వాత ఒక్కటంటే ఒక్క ఛాన్స్ రాబట్టుకోలేదు అమ్మడు.లేటెస్ట్ గా నితిన్ వెంకీ కుడుముల కాంబినేషన్ లో వస్తున్న రాబిన్ హుడ్ సినిమాతో అమ్మడు ఛాన్స్ అందుకుంది. సినిమాలో శ్రీలీల హీరోయిన్ కాగా అందులో అది దా సర్ ప్రైజు అనే స్పెషల్ సాంగ్ లో కనిపించనుంది కెతిక శర్మ. ఈమధ్యనే రిలీజైన ఈ సాంగ్ మాస్ ఆడియన్స్ కు బాగా రీచ్ అయ్యింది. ముఖ్యంగా కెతిక ఈ సాంగ్ చేస్తే కెరీర్ బూస్ట్ అందుకుంటుంది అన్న ఆశతో చేసింది. సినిమా రిలీజ్ కు ముందే ఈ సాంగ్ సోషల్ మీడియాలో వైరల్ గా మారింది.కెతిక కూడా తన మీద వస్తున్న ఈ అటెన్షన్ ని మరింత పెంచుకునేందుకు ఆమె కూడా సోషల్ మీడియాలో ఈ సాంగ్ నే ప్రమోట్ చేస్తుంది. సాంగ్ లో కెతిక గ్లామర్ ట్రీట్ కుర్రాళ్లకు చెమటలు పట్టిస్తుందని అంటున్నారు. కెతిక శర్మ నిజంగానే ఈ సాన్ తో ఒక ఊపు ఊపేసేలా ఉంది. శేఖర్ మాస్టర్ కొరియోగ్రఫీ సాంగ్ కి స్పెషల్ ఎట్రాక్షన్ గా నిలిచింది. యూట్యూబ్ లో రిలీజైన సాంగ్ కే మంచి రెస్పాన్స్ రాగా ఇక థియేటర్ లో ఈ సాంగ్ ఆడియన్స్ ని ఊగిపోయేలా చేస్తుందని అంటున్నారు.నితిన్, వెంకీ కుడుముల ఇదివరకు భీష్మతో హిట్ అందుకున్నారు. ఇప్పుడు మళ్లీ రాబిన్ హుడ్ తో ఆ హిట్ మేనియా కొనసాగించాలని చూస్తున్నారు. సినిమా పై ఇప్పటికే పాజిటివ్ బజ్ ఏర్పడగా ట్రైలర్ రిలీజ్ అయితే కానీ సినిమా ఏ రేంజ్ లో ఉంటుందన్నది తెలుస్తుంది. ఐతే సినిమా గురించి మేకర్స్ మాత్రం తప్పకుండా ఆడియన్స్ ని అలరిస్తుందని గట్టి నమ్మకంతో చెబుతున్నారు. నితిన్ కూడా కొన్నాళ్లుగా సక్సెస్ కోసం ట్రై చేస్తున్నాడు. రాబిన్ హుడ్ అతను కోరుకుంటున్న హిట్ అందిస్తుందో లేదో చూడాలి.

## ప్రీ టీజర్.. సముద్రం ఎదురుగా రక్తంతో కళ్యాణ్ రామ్!

నందమూరి కళ్యాణ్ రామ్, లేడీ అమితాబ్ విజయశాంతి ప్రధాన పాత్రల్లో వస్తున్న అర్జున్ సా/సా వైజయంతి సినిమాపై రోజురోజుకు అంచనాలు పెరిగిపోతున్నాయి. మాస్, యాక్షన్ ఎంటర్టైనర్‌గా తెరకెక్కుతున్న ఈ సినిమాకు ప్రదీప్ చిలుకూరి దర్శకత్వం వహిస్తుండగా, ప్రతీ అప్డేట్ ప్రేక్షకుల్లో ఆసక్తిని రేకెత్తిస్తోంది. తాజాగా చిత్రబృందం రిలీజ్ చేసిన ప్రీ టీజర్ ఒక్క షాట్‌తోనే సోషల్ మీడియాలో బజ్ క్రియేట్ చేశారు.కెమెరా రివీల్ చేసిన తొలి విజువల్‌లో, సముద్రపు ఒడ్డున ఓ పడవపై హీరో కళ్యాణ్ రామ్ వెనుక వైపు కూర్చొని కనిపించే విజువల్ హైలెట్ అవుతోంది. తెల్లటి షర్ట్ రక్తపు మరకలతో నిండిపోయి, అతని మౌన దృక్పథం ఎక్కడో ఊహించని పోరుకు సిద్ధమవుతున్నట్లు కనిపిస్తోంది. అతని ఎదుట కనిపిస్తున్న సముద్రం అతని ప్రయాణానికి ఓ సంకేతమా లేక తన ఎదురు దాడికి గట్టి ప్రణాళికనా అనే ప్రశ్నలు ప్రేక్షకుల మనసులో మెదులుతున్నాయి.ఈ ఒక్క షాట్ ద్వారా సినిమా హై లెవెల్ యాక్షన్ డ్రామాలా ఫీల్ ఇస్తోంది. కళ్యాణ్ రామ్ క్యారెక్టర్ చాలా ఇంటెన్స్ గా ఉండబోతున్నదని ఈ విజువల్ ద్వారా అర్థమవుతోంది. గతంలో మాస్ యాక్షన్ సినిమాల్లో కనిపించిన అతను, ఈసారి మరింత స్టైలిష్ మాస్ అవతారంలో కనిపించబోతున్నట్లు స్పష్టమవుతోంది. ప్రీ టీజర్ లో కనిపించే ఫ్రేమింగ్ సినిమా విజువల్ టోన్ ఎలా ఉండబోతుందో చెప్పకనే చెబుతోంది.ఈ మిస్టీరియస్ విజువల్‌తో టీజర్‌పై మరింత ఆసక్తి పెరిగింది. ఒక వైపు కళ్యాణ్ రామ్ పాత్ర రణరంగంలోకి దిగిందన్నది ఆసక్తికరంగా మారగా, మరో వైపు విజయశాంతి క్రూా రోల్ ఏ విధంగా ఉండబోతోందన్నది




ఉత్కంఠను రేకెత్తిస్తోంది. దర్శకుడు ప్రదీప్ చిలుకూరి ఈ సినిమా కథను కేవలం యాక్షన్ కోణంలో కాకుండా ఒక ఎమోషనల్ డ్రామాగా మలచినట్లు టాక్. అజనీష్ లోకనాథ్ అందిస్తున్న నేపథ్య సంగీతం ఈ విజువల్ కి అదనపు బలం ఇస్తుందని ఇండస్ట్రీ వర్గాలు చెబుతున్నాయి.కాగా, టీజర్ రిలీజ్ డేట్ కూడా ప్రీ టీజర్ లో అనౌన్స్ చేశారు. మార్చి 17న పూర్తి టీజర్ విడుదల చేయనున్నారు. ముప్పా అశోక్ వర్ధన్, సునీల్ బాలుసు భారీ స్థాయిలో ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఈ ప్రీ-టీజర్ విజువల్ చూస్తేనే కథలో ఎమోషనల్ డెప్త్, హీరో క్యారెక్టర్ ఆర్క్ ఎంత పవర్ఫుల్‌గా డిజైన్ చేశారో అర్థమవుతోంది. ఇది కేవలం సాధారణ మాస్ సినిమా కాదని, మిస్టరీ, రివేంజ్, యాక్షన్ మిక్స్ చేసి స్టైలిష్ యాక్షన్ థ్రిల్లర్ అనిపిస్తోంది. ఇక ఫుల్ టీజర్‌తో ఇంకెన్ని ఇంటెన్స్ మోమెంట్స్ బయటకు వస్తాయో లేదో చూడాలి.

## శ్రీలీల మళ్లీ పుంజుకుంటుందిగా..!



పెళ్లిసందడి సినిమాతో తెలుగు తెరకు పరిచయమైన శ్రీలీల మాస్ మహరాజ్ రవితేజ ధమాకాతో సూపర్ హిట్ అందుకుంది. ఆ సినిమా తర్వాత అమ్మడు వరుస సినిమా ఛాన్స్ లు అందుకుంది. ఐతే చేయడానికి అరడజను సినిమాల దాకా చేసినా అందులో భగవంత్ కేసరి, గుంటూరు కారం తప్ప మిగతా సినిమాలన్నీ కూడా డిజప్పాయింట్ చేశాయి. కెరీర్ లో ఎంత తక్కువ టైం లో స్టార్ క్రేజ్ వచ్చిందో అంతే త్వరగా డౌన్ ఫాల్ అయ్యింది శ్రీలీల. కొద్దిపాటి గ్యాప్ తో మళ్లీ శ్రీలీల వరుస అవకాశాలు అందుకుంటుంది.ప్రస్తుతం రవితేజతో మాస్ జాతర సినిమా చేస్తున్న శ్రీలీల నితిన్ రాబిన్ హుడ్ తో ఈ మంత్ ఎండ్ రాబోతుంది. ఈ సినిమాలతో పాటుగా అమ్మడు లేటెస్ట్ గా మరో లక్కీ ఛాన్స్ కొట్టేసిందని తెలుస్తుంది. ఇప్పటికే తెలుగుతో పాటు హిందీలో కార్తీక్ ఆర్యన్ తో ఒక సినిమా చేస్తుంది అమ్మడు. కోలీవుడ్ లో కూడా శివ కార్తికేయన్ తో పరాశక్తి సినిమాలో అవకాశం దక్కించుకుంది.వీటితో పాటు మళ్లీ తెలుగు స్టార్ ఛాన్స్ లు వరుస కడుతున్నాయి. ఈ సినిమాలతో మళ్లీ శ్రీలీల పుంజుకుంటుందని చెప్పొచ్చు. శ్రీలీల డ్యాన్స్ సినిమాలకు అడ్వాంటేజ్ అవుతుంది. ఆమె ఉంటే మ్యూజిక్ అదిరిపోతుంది. ఐతే శ్రీలీలతో కలిసి డ్యాన్స్ చేయాలంటే హీరోలు కాస్త కష్టపడాల్సి వస్తున్నా కూడా అమ్మడు మాత్రం తన ఫ్యాన్స్ ని అలరించేందుకు అదరగొట్టేస్తుంది.రాబిన్ హుడ్ వైబ్ చూస్తుంటే శ్రీలీల ఖాతాలో ఒక హిట్ పడేలా ఉంది. ఇక వీటితో పాటుగా పవర్ స్టార్ తో చేస్తున్న ఉస్తాద్ భగత్ సింగ్ ఉండనే ఉంది. సో అమ్మడు మళ్లీ తన స్టార్ మేనియా కొనసాగించాలని చూస్తుంది. శ్రీలీల తప్పకుండా మళ్లీ తిరిగి ఫాం లోకి వచ్చేలా ఉంది. స్టార్ సినిమాలే కాదు యువ హీరోల సినిమాలతో కూడా శ్రీలీల ఆకట్టుకుంటుంది. రాబిన్ హుడ్, మాస్ జాతర ఇలా టాలీవుడ్ లో మళ్లీ తన పంథా కొనసాగించాలని చూస్తుంది.బాలీవుడ్ లో శ్రీలీల చేస్తున్న సినిమా ఆషికి 2 సీక్వెల్ అనే టాక్ ఉంది. కార్తీక్ ఆర్యన్ తో అమ్మడు లిప్ లాక్స్ గట్రా కానిచ్చినట్టు చెప్పుకుంటున్నారు. మరి శ్రీలీల బాలీవుడ్ ఎంట్రీ ఆమెకు ఎలాంటి ఫలితాన్ని అందిస్తుంది అన్నది చూడాలి. ఐతే సౌత్ తో పాటు బాలీవుడ్ లో కూడా అమ్మడు అదరగొట్టాలని చూస్తుంది.

EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY CHALLA SRIKANTH, PRINTED AT SRINIVASA PRINTERS D.NO 7-4-5, NEAR RAMALAYAM TEMPLE, BAPATLA WEST,(U) VILLAGE, BAPATLA -522101, GUNTUR DISTRICT, ANDHRA PRADESH, PUBLISHED AT D.NO 7-4-5, NEAR RAMALAYAM TEMPLE, BAPATLA -522101 GUNTUR DISTRICT, ANDHRA PRADESH,
EDITOR : CHALLA SRIKANTH, RNI : APBIL / 2023 / 86665, CELL: 6281086394 , EMIL SRIKANTH9550389070@GMAIL.COM